




బీరవోలు గ్రామ సమీపంలో చెట్ల మధ్య శిథిలమై ఉన్న వేణుగోపాలస్వామి ఆలయం



ఎస్ఎస్ ట్యాంకుకు పడ్డ గండి



బ్రిజేంద్రుడి బిల్డప్

- ఆళ్లగడ్డలో అభివృద్ధి శూన్యం
- కేసీ నుంచి రెండు పంటలకు నీరిస్తానని పట్టించుకోని జగన్
- ఒక్క హామీకి కట్టుబడని ఎమ్మెల్యే గంగుల
- ఐదేళ్లలో ఆళ్లగడ్డ ప్రజలకు నరకం
- అభివృద్ధి చేశామంటూ వైసీపీ కలరింగ్

గత ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా జగన్ పాదయాత్రలో భాగంగా ఆళ్లగడ్డలో పర్యటించారు. ఆ సందర్భంగా రైతాంగానికి కేసీ కెనాల్ ద్వారా రెండు పంటలకు నీరిస్తానని హామీ ఇచ్చారు. తనను ఎమ్మెల్యేను చేస్తే ఆళ్లగడ్డను అన్ని విధాలుగా తీర్చుదిద్దుతానని, అహోబిలం దేవస్థానం అభివృద్ధి చేస్తానని, తెలుగుగంగ పంట కాల్వలు నిర్మిస్తానని, పురపాలక పరిధిలో పార్కు ఏర్పాటు చేస్తానని గంగుల బ్రిజేంద్రనాథ్‌రెడ్డి హామీలు ఇచ్చారు. ఆ ఇద్దరి హామీలను నమ్మిన నియోజకవర్గం ప్రజలు వైసీపీకి నియోజకవర్గంలో 35 వేల భారీ మెజారిటీ కట్టబెట్టారు. కానీ, గెలిచాక సీఎం జగన్ ఇటు తిరిగి చూడలేదు. గంగుల నియోజకవర్గం అభివృద్ధిపైన కనీసం దృష్టి సారించలేదు. ఈ తీరు మీద నియోజకవర్గ ప్రజలు తీవ్ర అసహనంతో ఉన్నారు.

నంద్యాల, మే 8 (ఆంధ్రజ్యోతి)/ఆళ్లగడ్డ/రుద్రవరం/చాగలమర్రి: ఐదేళ్ల కింద వైఎస్ జగన్, గంగుల బ్రిజేంద్రనాథ్‌రెడ్డి ఆళ్లగడ్డకు అరచేతిలో వైకుంఠం చూపించారు. కేసీ కెనాల్ నుంచి రెండు పంటలకు సాగు నీరు ఇస్తానని జగన్ అన్నారు. అప్పుడు జనాలు నిజమే అనుకున్నారు. జగన్ సీఎం అయ్యారు. బ్రిజేంద్రనాథ్‌రెడ్డి ఎమ్మెల్యే అయ్యారు. కానీ ఆళ్లగడ్డ దుస్థితి ఏమీ మారలేదు. అవినీతికి చోటు లేకుండా చేస్తానని బ్రిజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. కానీ పరోక్షంగా తన బంధువులను, అనుచరులతో ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు వినిపించేవి. అహోబిలం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే అనుచరుల దందాలు ఎక్కువయ్యాయి. దేవస్థానానికి ఆదాయాన్నిచ్చే ప్రతిదానిలో ఎమ్మెల్యే అనుచరుడు అధికార జులుం చూపిస్తూ డబ్బులు దండుకుంటున్నాడన్న విమర్శలున్నాయి. ఎమ్మెల్యే అనుకూల వర్గీయులు టోల్‌గేట్‌ను నిర్వహిస్తూ దేవస్థానానికి వచ్చే భక్తుల వాహనాలకు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు. చివరకు దేవస్థానంలోని వేదపండితులను వేధిస్తూ వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పలు విమర్శలున్నాయి. ఇక దేవస్థానానికి సంబంధించిన వివిధ పనుల వేలం పాటల్లో ఇతరులను ఎవరినీ పాల్గొననివ్వకుండా ఎమ్మెల్యే అనుచరులే పాటలను దక్కించుకుంటున్నారన్న ప్రచారం జోరుగా ఉంది. పైగా వేలం పాడాక దేవస్థానానికి కట్టాల్సిన డబ్బులు కట్టకుండా దేవునికే శఠగోపం పెడుతున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి. ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలోని ఫారెస్టు భూములను ఎమ్మెల్యే వర్గీయులు కొంతమంది ఆక్రమించారన్న ఆరోపణలు ఎప్పటి నుంచో వినిపిస్తున్నాయి.

శిల్ప కళాకారులపై రాయల్టీ బండ

ఆళ్లగడ్డలో తయారైన శిల్పాలకు దేశ వ్యాప్తంగా మంచి పేరుంది. శిల్పకళపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి 2వేల మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. గత ప్రభుత్వంలో శిల్ప కళ అభివృద్ధికి ఏర్పాటు చేసిన మ్యూజియం నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రనాథ్‌రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. విగ్రహాలు తయారు చేసేందుకు అవసరమయ్యే రాయిపై రాయల్టీ ఇవ్వాలని శిల్ప కళాకారులు కోరినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు.

మట్టిని మింగేశారు..!

రుద్రవరం మండలంలోని రామాపురం కొండల్లో తవ్వకాలు



నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనుచరుల ఎర్రమట్టి దందా విచ్చలవిడిగా సాగుతోంది. ఆళ్లగడ్డ మండంలోని బాచేపల్లె తిప్పలను, చెరువులను, కొండలను తవ్వేసి కోట్లకు పడగలెత్తారు. చివరకు ఫారెస్టు అధికారులను బెదిరించి ఫారెస్టు భూముల్లో అక్రమ తవ్వకాలు జరిపారన్న విమర్శలున్నాయి. ఇక నియోజకవర్గంలోని దాదాపు అన్ని చెరువుల్లో సాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలను ప్రశ్నిస్తే ఎమ్మెల్యే పేరు చెప్పి బెదిరించడం అధికార పార్టీ నాయకులకు అలవాటైంది. దీనిపై మాజీ మంత్రి అఖిలప్రియ తీవ్రంగా విరుచుకుపడినా, మట్టి అక్రమ తరలింపు ఆగలేదు. ఈ ఆదాయాల్లో ఎమ్మెల్యేకు ఏమైనా వాటా ఉందా? లేకపోతే ఎందుకు ఆయన ఈ అక్రమాలను ఎందుకు ఆపడం లేదనే విమర్శ ఉంది. రుద్రవరం మండలంలోని తువ్వపల్లె, రామాపురం, అలమూరు ప్రాంతాల్లో ఉన్న సుమారు 200 ఎకరాల కొండల్లో వైసీపీ నేతల అక్రమ తవ్వకాలకు అడ్డు లేదు. ఎక్సవేటర్లతో అక్రమంగా కొండలను తవ్వి ఎర్రమట్టి, గ్రావెల్, గుండ్రాళ్ల, కంకరను తరలిస్తున్నారు. భూగర్భ గనులశాఖ, రెవెన్యూ అధికారుల నుంచి అనుమతులు లేకున్నా, ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించకుండా రోజుకు వందలాది ట్రిప్పులు తరలించుకపోతున్నారు.

రూ.50 కోట్ల నిధుల ప్రకటన ఏమైనట్టు?

ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో అభివృద్ధి గురించి ఎమ్మెల్యే, మున్సిపల్ స్థాయి నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఏడాదిన్నర క్రితం ఆళ్లగడ్డకు వచ్చిన సీఎం జగన్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.50 కోట్లు, నియోజకవర్గ అభివృద్ధికి రూ.50 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికీ ఆ నిధులు ఊసే లేదు. వీటి విడుదల గురించి ఎమ్మెల్యే బ్రిజేంద్రనాథ్‌రెడ్డి ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురాలేదు. ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో డ్రైనేజీ కాలువల నిర్మాణం అధికార పార్టీ గుత్తేదారులకు మేలు చేయడానికి తప్పించి, ప్రజలకు ఉపయోగపడలేదు. పంచాయతీలుగా ఉన్న పడకండ్ల, పి.చింతకుంట గ్రామాలతో 2011లో ఆళ్లగడ్డను మున్సిపాలిటీగా మార్చారు. అయినా ఈ రెండు గ్రామాల్లో కనీస అభివృద్ధి లేదు. పన్నుల భారం పెరగడం తప్ప మేలు ఏమీ జరగలేదని ఈ గ్రామాల ప్రజలు అంటున్నారు.

చెరువు భూములు అన్యాక్రాంతం

రుద్రవరం మండలంలో 16 చెరువులు కింద సుమారు 2500 ఎకరాల్లో ఆయకట్టు భూములు. 1500 ఎకరాల్లో నాన్ ఆయకట్టు భూములున్నాయి. ఇవి కాకుండా మండల పరిధిలో మరో 16 కుంటలు ఉన్నాయి. వీటి నుంచి తాగు, సాగు నీరు సరఫరా అవుతోంది. అధికార పార్టీకి చెందిన కొందరు ఆలమూరు చీలబోయిన చెరువు, బీరవోలు, ముకుందాపురం ఎర్రచెరువు, టి.లింగందిన్నె చింతలచెరువు, రుద్రవరం రంగారెడ్డి చెరువు, దక్షిణ కొట్టాల సమీపంలోని పెద్దచెరువు, చిన్నకంబలూరులోని కొత్తచెరువు, కాటమ్మ, చెరువు, చందలూరు రాళ్లవాగు చెరువు, రుద్రవరంలోని పెద్దరాజు చెరువు, రామాయకుంట, చోళరెడ్డికుంట, గంగమ్మకుంట, మౌలాలి కుంట, పోలన్న కుంటలకు చెందిన దాదాపు 800 ఎకరాల భూమిని ఆక్రమించారు. రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు ఏకంగా పాసు బుక్కులను కూడా మంజూరు చేశారు.

మాన్యం ఆదాయం ఏమైనట్లు..?

రుద్రవరం మండలం బీరవోలు గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయానికి మాన్యం భూములు రుద్రవరం, మహానంది, నంద్యాల మండలాల్లోని 42 సర్వేనెంబరులో 10.82, 170లో 4.50, 281లో 7.02, 241/1లో 2.39 ఎకరాలు ఉన్నాయి. 2023 మే 18న వేలం పాట నిర్వహించారు. రూ.2.80 లక్షల ఆదాయం వచ్చింది. ఈ మొత్తాన్ని కాజేశారనే విమర్శలు ఉన్నాయి. ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమాలను ఇన్ని రోజులు పట్టించుకోకుండా, సరిగ్గా ఎన్నికల కోడ్‌కు ముందు ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రనాథ్‌రెడ్డి తండ్రి మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి భూమిపూజ చేశారు.

రోడ్లను బాగు చేయలేని ఎమ్మెల్యే..!

వైసీపీ పాలనలో రోడ్లు అధ్వాన స్థితికి చేరుకున్నాయి. రుద్రవరం మండలంలోని పేరూరు, బి.నాగిరెడ్డిపల్లె గ్రామాల మధ్య కంకర తేలి రహదారి పూర్తిగా పాడైపోయింది. పెద్దకంబలూరు, దక్షిణకొట్టాలు, శ్రీరంగాపురం, కోటకొండ గ్రామాల మధ్య కల్వర్టుల నిర్మాణం చేపట్టలేదు. చిత్తరేణిపల్లె - మిట్టపల్లె, ముకుందాపురం - తిమ్మనపల్లె, తిమ్మనపల్లె - నరసాపురం, ఆలమూరు, ఓబులంపల్లె గ్రామాల మధ్య రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ఇలా మండలంలోని పలు గ్రామాల మధ్య రహదారులు ప్రయాణయోగ్యంగా లేవు. ఈ రహదారులను ఇన్నేళ్లు పట్టించుకోని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి హడావిడిగా నాబార్డు కింద రూ.5.92 కోట్ల నిధులతో చందలూరు గ్రామం నుంచి మందలూరు మీదుగా జంబులదిన్నె మెట్ట వరకు రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. పాత రోడ్డును పెకలించి కంకర చల్లి వదిలేశారు.



రుద్రవరం మండలం చందలూరు సమీపంలో గుంతలమయమైన రహదారి

- గత టీడీపీ ప్రభుత్వం భూగర్భజలం పెంచాలన్న లక్ష్యంతో రుద్రవరంలో వెలుగు కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, తహసీల్దారు కార్యాలయ ఆవరణలో రూఫ్‌వాటర్ రీచార్జి స్ట్రక్చర్ నిర్మాణం చేపట్టింది. వర్షం కురిసినపుడు వర్షపు నీరు భవనాలపై నుంచి స్ట్రక్చర్‌కు మళ్లించే ఏర్పాటు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక వీటిని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.
- రుద్రవరం మండలంలోని ఆలమూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 5.06 ఎకరాల్లో క్రీడామైదానం ఉంది. అయితే ఈ మైదానం పాఠశాలకు దూరంగా ఉండటంతో ప్రభుత్వం పట్టించుకోలేదు.
- రుద్రవరం మండలంలోని చింతలచెరువు, పెద్దవంగలి గ్రామాల పరిధిలో తెలుగుగంగ లీకేజీ నీటితో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా చింతలచెరువు ఎస్సీ కాలనీ సమీపంలో తెలుగుగంగ నీరు పారేంత కాలం రహదారిపై నీరు పారుతోంది.
- ఇదే మండలంలోని ముత్యాలపాడు, డి.వనిపెంట, చింతలచెరువు, తిప్పనపల్లె గ్రామాల్లోగల చెరువులు మరమ్మతు పనులు చేయడం లేదు.
- రుద్రవరం మండలం శ్రీరంగాపురం గ్రామ సమీపం లో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు ఉంది. దీని ద్వారా రుద్రవరం, శిరివెళ్ల మండలాల్లోని 8 గ్రామాలకు తాగునీరు అందు తోంది. ఈ సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు 2019లో గండి పడిం ది. దీనిని పూడ్చిస్తానని ఎమ్మెల్యే వాగ్దానం చేశారు. కానీ ఇప్పటికీ పూడ్చలేదు.

మండుటెండల్లో గాలి వాన

ఉరుములు మెరుపులు, పిడుగుపాటు

నంద్యాల, మే 8 (ఆంధ్రజ్యోతి), మే 8 : మండే ఎండల్లో ఉపశమనం కలిగిస్తూ మంగళవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షం వల్ల వాతావరణం చల్లబడింది. పిడుగుపాటుతో నందికొట్కూరు మండలంలోని మల్యాల గ్రామంలో రెండు కోడె దూడలు మృత్యువాతపడ్డాయి. ఆత్మకూరు మండలం కరివేన గ్రామ శివార్లలోని రెండు గడ్డి వాములు దగ్ధమయ్యాయి. చాగలమర్రి మండలంలో 76.4 మీ.మీ. వర్షపాతం నమోదైంది. మండలంలో విద్యుత్ శాఖకు భారీ నష్టం వాటిల్లింది. ఉయ్యాలవాడ మండలం రూపనగుడి వద్ద కుందూ వంతెనపై వరద ప్రవహించింది. రుద్రవరంలోని అంజనేయస్వామి దేవాలయం ధ్వజస్తంభం కూలిపోయింది. నందికొట్కూరు పట్టణంలో పిడుగుపాటుకు రూ.4 లక్షల విలువగల ఎలక్ట్రానిక్ వస్తులు షార్ట్‌సర్క్యూట్‌కు దెబ్బతిన్నాయి. మహానంది మండలంలో 750 ఎకరాల్లో అరటి పంట నష్టం జరిగింది.



రుద్రవరం మండలం చిత్తరేణిపల్లెలో రేకులషెడ్డుపై కూలిన వేప చెట్టు



మల్యాల గ్రామంలో పిడుగు పాటుకు మృతి చెందిన కోడెదూడలు



కేపీ తండాలో వేరుశనగపై కప్పిన పట్టలపై నిలిచిన వర్షపు నీరు

వైసీపీకి ఓటు వేస్తే ప్రజల ఆస్తులు తాకట్టే: బీసీ



బీసీ, కాటసాని, చల్లాను పూలమాలలతో సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

అవుకు, మే 8: వైసీపీకి ఓటు వేస్తే సీఎం జగన్ ప్రజల ఆస్తుల తాకట్టు పెడతారని బనగానపల్లె అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారం ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా అవుకు మండలంలోని కోనాపురం మెట్టుపల్లె, అవుకు, అన్నవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన బీసీ జనార్దన్‌రెడ్డి టీడీపీ ప్రధాన కార్యదర్శులు చల్లా విజయభాస్కర్‌రెడ్డి, కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి, గూడాల ప్రతాప్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, వంగల పరమేశ్వరరెడ్డి, కాత్రెడ్డి మల్లికార్జునరెడ్డి, మొట్ల రామిరెడ్డి, బత్తిన మద్దిలేటిగౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి సూపర్‌సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ కాటసాని రామిరెడ్డి ప్రజలను ఓటు అడిగే హక్కు కోల్పోయారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా 99 శాతంపూర్తి చేశానని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. కాటసాని రామిరెడ్డికి సంపాదనపై ఉన్న ఆసక్తి నియోజకవర్గంపై లేదన్నారు. టీడీపీకి ప్రజలనుంచి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు టీడీపీపై దాడులకు దిగడం సిగ్గు చేటన్నారు. అవుకులో 400 ఇళ్లపట్టాల కోసం డబ్బులు వసూలు చేసి 130 ఇంటి పట్టాలు ఇచ్చారన్నారు. అవుకులోని ప్రజలను ఓ వైసీపీ నాయకుడు భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని మండిపడ్డారు.

ముస్లింలను మోసం చేసిన జగన్ : శబరి



మాట్లాడుతున్న బైరెడ్డి శబరి

నంద్యాల (నూనెపల్లె), మే 8: ముస్లిం మైనార్టీ పథకాలను కొనసాగించకుండా వారిని జగన్మోహన్‌రెడ్డి మోసం చేశారని టీడీపీ నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్ మండిపడ్డారు. టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు గఫార్, సుభాన్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం బుధవారం రాత్రి స్థానిక ఫరూక్‌నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.బాబన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు ఏవీఆర్ ప్రసాద్, తాతిరెడ్డి తులసిరెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, టీడీపీ నాయకుడు డా.రవికృష్ణ, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శబరి, ఫరూక్ మాట్లాడుతూ ముస్లిం సంక్షేమాన్ని జగన్ విస్మరించారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు మణియార్ ఖలీల్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలను ఇస్త్రీ చేసేస్తా



26, 27వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఇస్త్రీ చేస్తూ ఓటర్లను ఆకట్టుకున్న గౌరు జనార్దన్‌రెడ్డి

కల్లూరు, మే 8: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాణ్యం టీడీపీ కూటమి అభ్యర్థి గౌరు చరితమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ప్రజల సమస్యలను ఇస్త్రీ చేసేస్తారని గౌరు తనయుడు గౌరు జనార్ద న్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కల్లూరు అర్బన్ 26, 27 వార్డులు ఆదిత్యనగర్, కృష్ణానగర్‌లో ఆయన ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారంలో పాల్గొని సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో ఎన్‌డీఏలోని టీడీపీ కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. 13న జరగనున్న పోలింగ్ రోజు సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి పాణ్యం ఎమ్మెల్యే, నంద్యాల ఎంపీ టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, కేతూరు మధు, రాంబాబు, విశ్వం, రఫీ తదితరులు పాల్గొన్నారు.

అన్న వచ్చాడంటే చెట్లు నరకాల్సిందే..!





సీఎం జగన్ మోహన్ రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్నూలు నగరానికి వస్తున్నారు. ఇంకేముంది.. అధికారులు చెట్లపై పడ్డారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి వస్తున్నాడని, ఆయనకు చెట్లు ఏమాత్రం అడ్డు ఉండకూడదని నీడను ఇచ్చే పచ్చని చెట్లను అధికారులు నరికేశారు. ఎస్టీబీసీ కళాశాల ఎదురుగా ఉన్న చెట్ల కొమ్మలను నరికేశారు. అసలే ఎండా కాలం... వేడిమి, ఉక్కపోతతో అల్లాడుతున్న జనాలు చెట్లను నరికవేయడాన్ని చూసి ఇదేం కర్మ అంటూ తలలు పట్టుకుంటున్నారు. సంవత్సరాలపాటు పెరిగిన చెట్లను ఉన్నఫలంగా నరికివేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

- కర్నూలు న్యూసిటీ



పాణ్యంపై పట్టు ఎవరిదో

- నాడు... నేడు పాణ్యమే.. అయినా మారని తలరాత
- 13వ దఫాలుగా ఎన్నికలు, ఒక ఉప ఎన్నిక
- అయినా.. అభివృద్ధి శూన్యం.. ● అంతా కబ్జాలమయమే...
- అభ్యర్థుల గెలుపును శాసిస్తున్న కల్లూరు ఓటర్లదే ప్రధాన భూమిక

కర్నూలు, మే 8:

పాణ్యం నియోజకవర్గం ఏర్పడి ఇప్పటికీ.. దాదాపు 60 ఏళ్లు. 13 దఫాలుగా ఎన్నికలు, ఒక ఉప ఎన్నిక జరిగాయి. ఈ నియోజకవర్గం నుంచే గెలుపొందిన అభ్యర్థి కోట్ల విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పని చేశారు. 2006 తర్వాత జరిగిన పునర్విభజనలో పాణ్యం నియోజకవర్గంలో మండలాలు మారినా.. పాణ్యం పేరు మాత్రం మారలేదు. పునర్విభజన కంటే ముందు పాణ్యం నియోజకవర్గంలో పాణ్యం, బనగానపల్లి, బేతంచెర్ల, వెల్దుర్తి మండలాలు ఉండేవి. పునర్విభజన తర్వాత ఓర్వకల్లు, గడివేముల, కల్లూరు మండలాలు చేరాయి. పాణ్యం నియోజకవర్గంలో 3,31,706 మంది ఓటర్లు ఉన్నారు. కర్నూలు జిల్లాలో పెద్ద నియోజకవర్గం పాణ్యమే.



ఆరుసార్లు కాటసాని గెలిచినా...



13 సార్లు జరిగిన ఎన్నికల్లో ఆరు సార్లు కాటసాని రాంభూపాల్ రెడ్డి విజయం సాధించారు. 1985, 1989, 1994, 2004, 2009, 2019 ఎన్నికల్లో ఆయన ఐదుసార్లు కాంగ్రెస్ తరపున, ఒకసారి వైసీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు. ఒకసారి మాత్రం ఇండిపెండెంట్‌గా చేసి ఓడిపోయారు. పాణ్యం నియోజకవర్గంలో తన కంటూ ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నా అభివృద్ధిలో మాత్రం ఆశించిన స్థాయిలో కనిపించలేదు. మొదటి నుంచి నేటి దాకా ఆయన భూములపై కన్నేశారు. అప్పటి నుంచి కబ్జాల కాటసానిగానే పేరు ఉంది. ఆయన గానీ, ఆయన అనుచరవర్గం కానీ భూములపై కన్నేశారంటే అది కబ్జా కావాల్సిందే అని ప్రచారం ఉంది. ఎన్నికల్లో హామీలు గుప్పించి.. ఆ తరువాత నెరవేర్చడంలో విఫలమవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. పాణ్యం మండలంలో స్టీల్ ప్లాంటు, నూలుమిల్లు ఇలా ప్రధాన పరిశ్రమలన్నీ మూతపడ్డాయి. పాణ్యం సిమెంటు ఫ్యాక్టరీ కూడా పలు దఫాలుగా మూతపడి ఇటీవలే మళ్లీ ప్రారంభమైంది. గ్రామాల్లోని రోడ్లన్నీ పూర్తిగా ఛిద్రమయ్యాయి. కమీషన్లు, సెటిల్మెంట్ల వల్లనే పాణ్యంలోనే పరిశ్రమలు మూతపడడానికి కారణమనే ప్రచారం ఉంది. ఎవరైనా ప్రధాన పారిశ్రామికవేత్త పరిశ్రమలు తెరవాలని ముందుకు వస్తే.. ఇక్కడి నాయకులు పెద్ద ఎత్తున కమీషన్లు గుంజుతారనే ఆరోపణలు ఉన్నాయి. గడివేముల మండలంలో ఎస్సార్బీసీ కాలువకు చిన్నతూము కట్టడానికి కూడా ఎమ్మెల్యే శ్రద్ధ కనబరచలేదు. ఈ కాల్వకు తూము కడితే.. సుమారు ఐదారువేల ఎకరాలకు సాగునీరు అందుతుందని స్థానికులు చెబుతున్నారు. గతంలో వెలగమాను రిజర్వాయరుకు హామీ ఇచ్చినా అది కూడా కార్యరూపం దాల్చలేదు. ఏరాసు ప్రతాప్ రెడ్డి టీడీపీ ఇన్‌చార్జిగా ఉన్న సమయంలో ఒక చెరువుకు భూమి పూజ చేశారు. ఆ చెరువు నిర్మాణం పూర్తయినా.. ఆ చెరువు నుంచి కనీసం ఒక కాలువ కూడా తవ్వించలేకపోయారు.

కీలకం

పాణ్యం నియోజకవర్గంలో గెలిచిన, ఓడిన వారి వివరాలు...

సం..	గెలిచిన అభ్యర్థి	పార్టీ	సమీప అభ్యర్థి	పార్టీ	మెజార్టీ
2019	కాటసాని రాంభూపాల్ రెడ్డి	వైసీపీ	గౌరు చరిత	టీడీపీ	43,857
2014	గౌరు చరితారెడ్డి	వైసీపీ	కాటసాని రాంభూపాల్ రెడ్డి	ఎన్‌డీఎల్‌పీ	11,647
2009	కాటసాని రాంభూపాల్ రెడ్డి	కాంగ్రెస్-ఐ	బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి	టీడీపీ	8,914
2004	కాటసాని రాంభూపాల్ రెడ్డి	కాంగ్రెస్-ఐ	బిజ్జం పార్థసారథిరెడ్డి	టీడీపీ	3,582
1999	బిజ్జం పార్థసారథిరెడ్డి	టీడీపీ	కాటసాని రాంభూపాల్ రెడ్డి	కాంగ్రెస్(ఐ)	21,246
1994	కాటసాని రాంభూపాల్ రెడ్డి	కాంగ్రెస్-ఐ	కె. చంద్రశేఖర్ రెడ్డి	టీడీపీ	37,389
1993 (ఉ.ఎ)	కోట్ల విజయభాస్కర్ రెడ్డి	కాంగ్రెస్(ఐ)	రేణుకా చౌదరి	టీడీపీ	31,611
1989	కాటసాని రాంభూపాల్ రెడ్డి	కాంగ్రెస్(ఐ)	బి. సత్యనారాయణ రెడ్డి	టీడీపీ	15,017
1985	కాటసాని రాంభూపాల్ రెడ్డి	కాంగ్రెస్(ఐ)	బి. సత్యనారాయణ రెడ్డి	టీడీపీ	4,059
1983	సి. రామకృష్ణారెడ్డి	టీడీపీ	ఎంబీ రెడ్డి	కాంగ్రెస్(ఐ)	5,705
1978	ఏరాసు అయ్యపురెడ్డి	జనతా	ఎం. బలరామిరెడ్డి	కాంగ్రెస్(ఐ)	8,749
1972	ఏరాసు అయ్యపురెడ్డి	కాంగ్రెస్	ఏకగ్రీవం	--	--
1967	వెంకటరెడ్డి	స్వతంత్ర	ఇ. అయ్యపురెడ్డి	కాంగ్రెస్	1,584

పాణ్యం నియోజకవర్గం ఓటర్ల వివరాలు

మండలం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
కల్లూరు	1,02,691	1,08,49	36	2,11,219
ఓర్వకల్లు	23,639	25,001	14	48,654
పాణ్యం	18,005	19,171	22	37,198
గడివేముల	16,976	17,657	02	34,635
మొత్తం	1,61,311	1,70,321	74	3,31,706

ఒక్కరు కూడా మంత్రి కాలేదు

పాణ్యం నియోజకవర్గం ఏర్పడి 60 ఏళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఈ నియోజకవర్గం నుంచి ఇప్పటి వరకు ఒక్క ఎమ్మెల్యే కూడా మంత్రి కాకపోవడం విశేషం. 1993లో జరిగిన ఉప ఎన్నికల్లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి ఇక్కడి నుంచి పోటీ చేశారు. అంతకు మినహాయిస్తే..ఈ నియోజకవర్గం నుంచి ఆరు సార్లు గెలిచిన కాటసానికి, రెండు సార్లు గెలిచిన ఏరాసు అయ్యపురెడ్డికి కూడా మంత్రి పదవి దక్కలేదు.

కల్లూరు ఓటర్లదే ప్రధాన భూమిక

పాణ్యం నియోజకవర్గంలో అభ్యర్థుల గెలుపు ఓటముల్లో ప్రధాన భూమిక కల్లూరు ఓటర్లదే. కల్లూరు మండలంతోపాటు అర్బన్‌లోని 16 వార్డులతో కలిసి 2,11,219 మంది ఓటర్లు ఉన్నారు. మిగతా మూడు మండలాల్లో కలిపినా కూడా 1,20,497 మంది ఓటర్లు ఉన్నారు. రెండింతల ఓటర్లు కల్లూరులోనే ఉన్నారు. అర్బన్‌లోని ఓటర్లు ప్రధాన భూమికను పోషిస్తున్నారు.

● పట్టుకోసం చరితమ్మ వ్యూహాలు!

పాణ్యం మండలంలో పట్టుకోసం గౌరు చరితమ్మ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. కాటసాని వైఫల్యాలు ఎండగడుతూ తానేమి చేయదలుచుకుంటున్నారో.. వాటిని నొక్కి చెబుతూ ప్రజలను తన వైపును మళ్లించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవలే ఓర్వకల్లు, కల్లూరు, పాణ్యం, గడివేముల మండలాల్లో కాటసాని వర్గంగా చెబుతున్న కొంత మంది టీడీపీలో చేరడం ఆమెకు మరింత బలాన్నిచ్చినట్టయింది. వీరితో పాటు మరి కొంత మంది నాయకులు, కార్యకర్తలు కూడా టీడీపీలో చేరేందుకు సిద్ధం కాగా, కాటసాని అదిరింపులు, బెదిరింపులతో కొంత మంది వెనక్కి తగ్గారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.



ఓటెత్తిన ఉద్యోగులు

- పోస్టల్ ఓటింగ్ కోసం మూడు రోజులు బారులు
- టీడీటీ వైపే ముగ్గు చూపిన ఉద్యోగుల వర్గాలు
- 84.16 శాతం పోలింగ్ నమోదు
- ఇది రికార్డు అంటున్న వేతనజీవులు

కర్నూలు, మే 8 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెంట్ పోలింగ్ బుధవారం ముగిసింది. ఇన్నాళ్లు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి ఓటు వేసేందుకు పెద్దగా ఆసక్తి చూపని ఉద్యోగులు తాజా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు బారులు తీరారు. మండుటెండలను సైతం లెక్క చేయకుండా గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. 84.16 శాతం ఉద్యోగులు ఓటు హక్కు ఉపయోగించుకున్నారు. జగన్ ప్రభుత్వం అనుసరించిన ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలు, చలో విజయవాడకు వెళ్లినవారిని అరెస్టు చేసి అక్రమ కేసులు పెట్టడం, జేఏసీ ఆందోళన చేస్తే చర్చల పేరిట అవమానాలకు గురి చేయడం మొదలైన కారణాల వల్ల వారు ఆగ్రహంతో ఉన్నారు. వీరంతా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో టీడీపీకి జై కొట్టినట్లు తెలుస్తుంది. సాంకేతిక కారణాలు వల్ల ఎన్నికల సంఘం గురువారం కూడా అవకాశం ఇచ్చింది. ఆ వివరాలు ఇలా..

జిల్లాలో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు 20,355 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తులు చేశారు. ఈ నెల 6,7,8 తేదీల్లో వారు ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించారు. కర్నూలు నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కోసం కర్నూలు నగరం ఏ క్యాంపులోని ఇందిరాగాంధీ మెమోరియల్ హైస్కూల్ (కర్నూలు), పత్తికొండ నియోజవకర్గానికి ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ హైస్కూల్ (పత్తికొండ), కోడుమూరు నియోజకవర్గానికి ప్రభుత్వ టౌన్ మోడల్ స్కూల్ (కర్నూలు), ఎమ్మిగనూరు నియోజకవర్గానికి ఎంపీడీవో ఆఫీస్ మీటింగ్ హాల్ (ఎమ్మిగనూరు), మంత్రాలయం నియోజకవర్గానికి జడ్పీ హైస్కూల్ (మంత్రాలయం), ఆదోని నియోజకవర్గానికి నెహ్రూ మెమోరియల్ హైస్కూల్ (ఆదోని), ఆలూరు నియోజకవర్గానికి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (ఆలూరు), పాణ్యం నియోజకవర్గానికి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, బి క్యాంపు (కర్నూలు)లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం కల్పించారు.

● పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, పోలైన ఓట్లు, శాతం వివరాలు

నియోజకవర్గం	పీబీ ఓటర్లు	పోలైన ఓట్లు	శాతం
కర్నూలు	4,746	3,855	81.23
పత్తికొండ	2,195	1,986	88.20
కోడుమూరు (ఎస్సీ)	2,616	2,328	88.99
ఎమ్మిగనూరు	3,002	2,674	89.07
మంత్రాలయం	875	702	80.23
ఆదోని	2,291	1,820	79.44
ఆలూరు	1,682	1,372	81.57
పాణ్యం	5,208	4,346	83.45
మొత్తం	22,615	19,033	84.16

● 84.16 శాతం ఓటు హక్కు వినియోగం

జిల్లాలో 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ కోసం 22,615 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం సాయంత్రం లోగ 19,033 మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 3,582 మంది ఓటు వేయాల్సి ఉంది. మండుటెండల్లో కూడా క్యూలైన్లలో నిలబడి ఓటు వేయడం కొసమెరుపు. ఈ స్థాయిలో ఉద్యోగులు బారులుతీరి ఓటు వేయడం ఇదే ప్రథమం అని ఓ ఉపాధ్యాయుడు పేర్కొనడం కొసమెరుపు. ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉద్యోగులు ఉండడం వల్లే కసితో ఓటు వేశారని అంటున్నారు. అత్యధికంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 3,002 మంది ఉద్యోగులు ఉంటే 2,674 మంది ఓటు వేశారు. 89.07 శాతం పోలింగ్ నమోదైంది. కోడుమూరు (ఎస్సీ)లో 88.99 శాతం, పత్తికొండలో 88.20 శాతం, పాణ్యంలో 83.45 శాతం, ఆలూరులో 81.57 శాతం, కర్నూలులో 81.23 శాతం, మంత్రాలయంలో 80.23 శాతం, ఆదోనిలో తక్కువగా 79.44 శాతం ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకున్నారు. ఓటు వేయని ఉద్యోగులకు, చివరిగా బుధవారం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కూడా ఓటు వినియోగించుకోవడానికి గురువారం చివరి అవకావం ఇచ్చారు. అత్యధికంగా 5,208 పోస్టల్ బ్యాలెట్లు ఉంటే.. అత్యల్పంగా 875 ఓటర్లు ఉన్నారు.

జిల్లాలో హోం బ్యాలెట్ ఓటింగ్ 96.63 శాతంగా నమోదైంది. ఇందులో దివ్యాంగులు 415 మందికి గాను 410 మంది ఓటు వేశారు. అదేవిధంగా 85 ఏళ్లకు పైబడిన వారు 582 మందికి గాను 525 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

హోం ఓటింగ్ 96.63 శాతం



● టీడీపీకి జై కొట్టిన వేతన జీవులు

ఆయా నియోజకవర్గాల్లో మూడు రోజులుగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిగిన తీరు చూస్తే అత్యధిక శాతం ఉద్యోగులు టీడీపీకే జై కొట్టి ఉంటారని ఓటు హక్కు వినియోగించుకోడానికి వచ్చిన ఉద్యోగులు పేర్కొంటున్నారు. పలు నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద వైసీపీ నాయకులు కొందరు ప్రలోభాలకు గురి చేసినా కొందరు సున్నితంగా తిరస్కరిస్తే.. మరికొందరు ఇక్కడి నుంచి వెళ్లపోతే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించడంతో అక్కడి నుంచి వారు పలాయనం చిత్తగించినట్లు తెలుస్తుంది. కర్నూలు నియోజకవర్గం ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద మహిళా ఉద్యోగి ఒకరికి వైసీపీ నాయకుడు ఒకరు రూ.2 వేలు ఇస్తానని ఆశ చూపగా.. ఆమె రూ.16 తీసి ఆ వ్యక్తికి ఇచ్చి రూ.2,016 నీవే ఉంచుకో.. మా ఓటు ఎవరికి వేయాలో మాకు తెలుసు అంటూ తేల్చిచెప్పినట్లు తెలిసింది. మరో నియోజకవర్గం ఫెసిలిటేషన్ సెంటర్‌లో మహిళా ఉద్యోగి ఒకరు తన ఓటు వేసి బయటకి వచ్చాక.. మనం ఐదేళ్ల నరకం చూశాం.. మరికొద్ది రోజుల్లో మనకు స్వేచ్ఛ రాబోతుంది.. ఆలోచించి ఓటు వేయమని సూచనలు చేసినట్లు సమాచారం. అంటే.. ప్రభుత్వం తీరుపై ఉద్యోగుల్లో ఏ స్థాయిలో వ్యతిరేకత ఉందో ఇట్టే తెలుస్తుందని, పోస్టల్ బ్యాలెట్ తరహాలోనే 13న సార్వత్రిక పోలింగ్ కూడా ఏకపక్షంగా ఉండే అవకాశం ఉందని, ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల తీరు పరిశీలిస్తే ఉద్యోగులు ఎటు వైపు మొగ్గు చూపితే ఆ ప్రభుత్వమే వచ్చిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. మెజార్టీ ఉద్యోగులు టీడీపీకి అనుకూలంగా ఓటు వేసినట్టు తెలుస్తుంది.



ఆదోనిలో...



ఆలూరులో ఓటు హక్కు వినియోగించేకునేందుకు వచ్చిన ఉద్యోగులు

నంద్యాల జిల్లాలో పోస్టల్ బ్యాలెట్

ఓటింగ్ 95.2 శాతం



పోస్టల్ బ్యాలెట్ ఓటు వేస్తున్న ఉద్యోగులు

నంద్యాల (కల్చరల్), మే 8: జిల్లా వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తయింది. మూడు రోజులుగా జరిగిన పోలింగ్‌లో మొత్తం 16,287 మంది ఉద్యోగులు ఓటుహక్కును వినియోగించుకోవడంతో 95.2 శాతం పోలింగ్ నమోదైంది. ఆరు నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్‌బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. పోస్టల్‌బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో 16,287 మంది అత్యవసర సర్వీసులకు చెందిన ఉద్యోగులు, ఇతర విభాగాలకు సంబంధించిన సిబ్బంది, ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. బుధవారం నాడు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 538 మంది ఓటర్లు, శ్రీశైలంలో 655, నందికొట్కూరులో 614, డోన్‌లో 511, నంద్యాలలో 824, బనగానపల్లెలో 505 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రధానమంత్రి పర్యటనలో ఉన్న పోలీస్ సిబ్బందికి గురువారం కూడా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే వెసులుబాటు కల్పించినట్లు కలెక్టర్ వెల్లడించారు.



ఎమ్మిగనూరులో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఉద్యోగులు

ఎన్నికల పండుగకు రారండి...



ఎన్నికల ఆహ్వాన పత్రిక

ఆదోని, మే 8: ఈనెల 13వ తేదీన ఎన్నికల పండుగ ఉందని, అందరూ ఓటు వేద్దాం రండి... ఇదే మా ఆహ్వానం అంటూ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సృజన ఎన్నికల పండుగ ఆహ్వాన పత్రికను ఓటర్లకు పంపారు. ఈనెల మే 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మీ అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థుల ఎన్నికల మహోత్సవానికి తప్పకుండా హాజరై.. మీకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాల్సిందిగా కోరుతూ.. ఇదే ఆహ్వానం అంటూ పంపారు.

తొలిసారిగా జర్నలిస్టులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు



కర్నూలు(కలెక్టరేట్), మే 8: సార్వత్రిక ఎన్నికలలో విధులు నిర్వహించనున్న జర్నలిస్టులకు కేంద్ర ఎన్నికల సంఘం తొలిసారిగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును కల్పించింది. కర్నూలు జిల్లాలో 14 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటుకు దరఖాస్తు చేసుకున్నారు. వారందరూ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఉద్యోగులకు ఆర్టీసీ బస్సుల్లో రవాణా సదుపాయం

కర్నూలు(కలెక్టరేట్), మే 8: ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు మే 12వ తేదీన వారికి కేటాయించిన నియోజకవర్గాలకు ఆర్టీసీ బస్సుల ద్వారా రవాణా సదుపాయం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన బుధవారం తెలిపారు. కర్నూలు నుంచి పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాలకు వెళ్లేందుకు మే 12వ తేదీ ఉదయం 4.30, 5.30, 6.30 గంటలకు సుమారు 90 బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాల నుంచి కర్నూలుకు చేరుకునేందుకు ఉదయం 4.30, 5.30, 6.30 గంటలకు సుమారు 30 బస్సులు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బిగ్ ఫైట్



కోడుమూరు, మే 8:

కోడుమూరు నియోజకవర్గం కాంగ్రెస్‌కు కంచుకోట. 1962లో కోడుమూరు నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు నియోజకవర్గాన్ని ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వు చేశారు. మొదటిసారిగా 1962 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పోటీ చేసి గెలిచారు. 1967లో స్వతంత్ర అభ్యర్థి పీఆర్ రావు గెలుపొందారు. 1985 సంవత్సరంలో టీడీపీ అభ్యర్థి ఎం.శిఖామణి, 1989లో పెద్దాయన కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఆశీస్సులతో ఇంటిపెండెంట్ అభ్యర్థి అయిన మదనగోపాల్ గెలిచారు. 1972, 1978, 1983, 1994, 1999, 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులైన దామోదరం మునిస్వామి, ఎం.శిఖామణి, పరిగెల మురళీకృష్ణ గెలుపొందారు. రాష్ట్ర విభజన అనంతరం 2014, 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు ఎం.మణిగాంధీ, జరదొడ్డి సుధాకర్ విజయం సాధించారు.

కోడుమూరు నియోవర్గంలో ప్రధానంగా టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి, వైసీపీ అభ్యర్థి ఆదిమూలపు సతీష్ మధ్య బలమైన పోటీ ఉంది. టీడీపీలో బొగ్గుల దస్తగిరి గెలుపుకోసం డి.విష్ణువర్ధన్‌రెడ్డి పోరాటం చేస్తున్నారు. వైసీపీ అభ్యర్థి ఆదిమూలపు సతీష్ విజయం కోసం కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి కృషి చేస్తున్నారు. కోడుమూరు నియోజకవర్గంలో 1962 నుంచి 2019 వరకు 13 సార్లు ఎన్నికలు జరిగితే 1985లో మాత్రమే టీడీపీ గెలిచింది. చంద్రబాబునాయుడు కోడుమూరు నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ఎన్నికల్లో ఎలాగైన టీడీపీ జెండాను ఎగురవేయాలని ప్రయత్నిస్తున్నారు. నియోజకవర్గంలో కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, డి.విష్ణువర్ధన్‌రెడ్డి బలమైన కేడర్ ఉంది. ఇద్దరి బలాలను ఉపయోగించుకొని నియోజకవర్గంలో పాగవేయాలని టీడీపీ అధిష్టానం ఆలోచిస్తోంది. 2014, 2019 ఎన్నికల్లో వరుసగా రెండు సార్లు విజయం సాధించిన వైసీపీ మూడోసారి కూడా గెలిచి హ్యాట్రిక్ సాధించాలని పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా టీడీపీ, వైసీపీ నేతలు ఎత్తుకు పై ఎత్తులు వేసుకొంటూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు.

- టీడీపీ, వైసీపీల మధ్య బలమైన పోటీ
- గుబులు పుట్టిస్తున్న కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్ పార్టీ వల్ల ఎవరికి లాభం.. ఎవరికి నష్టం
- ప్రస్తుతం టీడీపీ, వైసీపీల మధ్య ప్రధాన పోటీ

దస్తగిరి బలాలు..

చంద్రబాబునాయుడు విడుదల చేసిన కూటమి మేనిఫెస్టో టీడీపీ వైపు ప్రజలు ఆకర్షితులు అయ్యారు. కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, డి.విష్ణువర్ధన్‌రెడ్డికి ఉన్న జన బలం.

బలహీనతలు..


ప్రచారంలో వెనకపడటం. కూటమి విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలం.
వెంటాడుతున్న కోట్ల, విష్ణుల వర్గ విభేదాలు.

సతీష్ బలాలు..

ప్రచారంలో దూసుకపోవడం. క్యాడర్‌ను ఒకే తాటిపైన నడిపించడం. నియోజకవర్గంలో వైసీపీకి బలమైన కేడర్ ఉండటం.

బలహీనతలు..

ఆదిమూలపు సతీష్ నాన్ లోకల్ అనే ప్రచారం. 2014, 2019 ఎన్నికల్లో రెండు సార్లు వైసీపీని గెలిపించినా నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయకపోవడం



గుబులు పుట్టిస్తున్న కాంగ్రెస్ :

మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ పది సంవత్సరాల నుంచి వైసీపీలో కొనసాగారు. 2019, 2024 ఎన్నికల్లో తనకే సీటు వస్తుందని ఆశపడి చివరకు భంగపడ్డారు. వైసీపీలో టికెట్టు రాకపోవడంతో చివరి నిమిషంలో సొంత పార్టీ అయిన కాంగ్రెస్‌లో చేరారు. తన ఉనికి చాటుకోవాలని కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల రంగంలోకి దిగాడు. దీంతో పరిగెల మురళీకృష్ణ పోటీ చేయడం వల్ల ఏ పార్టీకి ఎంత నష్టం వాటిల్లుతోందనని వైసీపీ, టీడీపీ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. మురళీకృష్ణ పోటీ చేయడం వల్ల ఎక్కువ శాతం వైసీపీకే నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



కోడుమూరు నియోజకవర్గం :

నియోజకవర్గంలో కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, కర్నూలు మండలాలు ఉన్నాయి.

పోలింగ్ స్టేషన్లు : 275
మొత్తం ఓటర్లు : 2,41,767
పురుషులు : 58,715
మహిళలు : 44,020
థర్డ్ జెండర్స్ : 11



అభివృద్ధికే తొలి ఓటు

చాగలమర్రి, మే 8: ప్రభుత్వ నిర్మాణంలో ఓటు కీలకం.. అత్యంత శక్తివంతం. ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపించగల పార్టీకే తమ ఓటు అని, అభివృద్ధి చేసే వారికే తొలి ఓటు వేయనున్నట్లు కొత్తగా ఓటు హక్కు పొందిన యువతులు పేర్కొన్నారు.

నిజాయితీగా ఉంటేనే అభివృద్ధి



మనం ఎన్నుకునే నాయకులు నిజాయితీగా ఉంటేనే అభివృద్ధి జరుగుతుంది. నాకు తొలి సారిగా ఓటు హక్కు రావడం ఆనందంగా ఉంది. ప్రతి ఓటరు కూడా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటును సద్వినియోగం చేసుకుంటే అభివృద్ధిపై నాయకులను నిర్భయంగా ప్రశ్నించవచ్చు. ఓటు వేసే ముందు ఆలోచించి వేయాలి.

- మినాకుమారి, డిగ్రీ, చాగలమర్రి

ఉద్యోగాలు కల్పించే వారికే ఓటు



ఉద్యోగ అవకాశాలు కల్పించే వారికే నా మొదటి ఓటు వేస్తా. చదువుకున్న యువతకు కావాల్సింది ఉద్యోగమే. కావున అందుకు కృషి చేసే వారికే అవకాశం ఇవ్వాలి. మొదటిసారి ఓటు హక్కు రావడం గర్వంగా ఉంది. పోలింగ్ తేదీ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నా.

- దాక్షాయణి, డిగ్రీ, చాగలమర్రి

చిత్తశుద్ధిగల నేతకే నా ఓటు



నాకు కొత్తగా ఓటు వచ్చింది. నిజమైన పేదలందరికీ మేలు చేకూర్చాలన్న చిత్తశుద్ధిగల నేతకే నా ఓటు. నిరుపేదల కోసం పథకాలు ప్రవేశపెట్టే నాయకుడిని ఎన్నుకోవాలి. విద్య, వైద్యం అందరికీ అందుబాటులోకి తీసుకొని రావడంపై దృష్టి పెట్టే నేతను ఎన్నుకోవాలి. పార్టీలకతీతంగా ఆలోచించి చిత్తశుద్ధిగల నాయకుడిని అసెంబ్లీకి పంపాలి. అదే నా ఆలోచన. అలాంటి వారినే గెలిపించాలి.

- గురుస్రవంతి, డిగ్రీ, చాగలమర్రి

ఓటు వజ్రాయుధం



ప్రలోభాలు ఆశ చూపి ఓటు వేయించుకోవాలనే నాయకులను ఎట్టి పరిస్థితుల్లో నమ్మను. వారికి నా తొలి ఓటు వేయను. ఓటు వజ్రాయుధం లాంటిది. నిజాయితీగా ఓటు వేస్తే మనకు కావాల్సిన అభివృద్ధి పనుల గురించి ఎన్నికైన ఎమ్మెల్యేలను ధైర్యంగా అడిగే అవకాశం ఉంటుంది. ఓటు వేయడం కీలక పరిణామంగా భావిస్తున్నా.

- నబిన, డిగ్రీ, చాగలమర్రి

మాకే ఓటేస్తామని ఒట్టేస్తేనే డబ్బిస్తాం..!

ఆత్మకూరు, మే 8: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆత్మకూరు ప్రాంతంలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు అధికార వైసీపీ భారీగా ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే బుధవారం నుంచే డబ్బు పంపకాలను మొదలుపెట్టినట్లు సమాచారం. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు రూ.2 వేలు పంపిణీ చేయగా, మిగతా ఓటర్లకు కూడా అదేవిధంగా రేట్ ఫిక్స్ చేసి డబ్బు పంపకాలను ముమ్మరంగా సాగిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. అయితే వీరిలో పక్కా టీడీపీ అని ముద్రపడిన వారికి పూర్తిగా డబ్బులు ఇవ్వడం లేదని తెలిసింది. అదే క్రమంలో వైసీపీ సానుభూతిపరులకు, తటస్థులైన ఓటర్లకు ఓటుకు రూ.2 వేల చొప్పున డబ్బును ముట్టజెప్పినట్లు పట్టణంలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే వైసీపీకి ఓటు వేస్తారా..? లేదా..? అనే డౌట్ ఉన్నవారికి మా పార్టీకి ఓటేస్తామని దేవుడి మీద లేక పిల్లల మీద ఒట్టేస్తేనే డబ్బు ఇస్తామని వైసీపీ నాయకులు షరతులు విధిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై పలువురు ఓటర్లు వైసీపీ నాయకుల తీరుపై మండిపడుతున్నట్లు తెలిసింది. మొత్తానికి ఎన్నికల వేళ ఆత్మకూరు ప్రాంతంలో వైసీపీ నాయకుల డబ్బు రాజకీయాలను ప్రజలు అసహించుకుంటున్నట్లు విమర్శలు ఉన్నాయి. వైసీపీ వాళ్లు ఎంత డబ్బు ఇచ్చిన టీడీపీ ఓటేస్తామని చాలా మంది ఓటర్లు చర్చించుకోవడం గమనార్హం. ఇదిలావుంటే వైసీపీ నాయకులు పట్టపగలే డబ్బు పంచుతున్నట్లు పోలీసులు మిన్నకుండిపోయారని విమర్శలు ఉన్నాయి.

ప్రమాణ పత్రంలో సంతకం..

- సమస్యలు మాత్రం యథాతథం



ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి సంతకం చేసిన ప్రమాణ పత్రం




ఆదోని టౌన్, మే 8: సీమ సమస్యలను పరిష్కరిస్తామని పోయినసారి పోటీ చేసిన అభ్యర్థులతో అసోసియేషన్ ఆఫ్ తుంగభద్ర ఎల్లెల్సీ ఆయకట్టుదారుల సంఘం సంతకాలను తీసుకుంది. అభ్యర్థులు సంతకాలయితే చేశారు కానీ ప్రధాన అంశాలను నేటికీ పరిష్కారానికి నోచుకోలేదు. రాయలసీమకు సంబంధించి ఎనిమిది అంశాల అమలుకు వ్యక్తిగతంగాను, పార్టీ పక్షాన కూడా పాటుపడతామని ప్రమాణ పత్రాలపై అభ్యర్థులు సంతకాలు చేశారు. అందులో ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి కూడా ఉన్నారు. సీమకు ప్రాణప్రదమైన సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక ఇరిగేషన్ కమిషన్ ఏర్పాటు, కడప ఉక్కు కర్మాగారం, గుంతకల్ రైల్వే జోన్, సీమలో కృష్ణా నది యాజమాన్య బోర్డు ఏర్పాటుతోపాటు, జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం, హార్టికల్చర్ కమిషనరేట్, మైనింగ్, దేవాదాయ, ఈఎన్సీ (ఇరిగేషన్) కార్యాలయాల ఏర్పాటు, ఇలా అనేక అంశాల సాధన కోసం పాటు పడతామని ప్రమాణపత్రంలో అభ్యర్థి సంతకాలు చేశారు. అందులో కేవలం ఆదోనిలో పాక్షికంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుతోపాటు, పెద్ద హరివాణం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణం మాత్రం జరిగింది. ప్రమాణ పత్రంలో ఉన్న ప్రధాన సమస్యలు మాత్రం యథాతథంగానే ఉండిపోయాయి.

విధుల నుంచి ఆప్కాస్ ఉద్యోగి తొలగింపు

కర్నూలు(న్యూసిటీ), మే 8: నగర పాలక సంస్థ పరిధిలోని ఇంజనీరింగ్ విభాగంలో ఆప్కాస్ ఉద్యోగిగా పని చేస్తున్న ఎం. రాజేష్‌ను విధుల నుంచి తొలగిస్తూ కమిషనర్ ఎ.భార్గవతేజ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల ఒకటిన కోడుమూరు నియోజకవర్గంలోని 38,39,40 వార్డులలో జరిగిన వైసీపీ ప్రచారం లో పాల్గొన్నందుకు ఎన్నికల నియమావళి ప్రకారం విచారణకు ఆదేశించారు. విచారణలో వైసీపీ నాయకులతోపాటు ప్రచారంలో పాల్గొన్నట్లు కమిషనర్‌కు నివేదికలు అందజేశారు. ఎన్నికల నియమావళి నిబంధనల ప్రకారం కమిష నర్ రాజేష్‌ను ఉద్యోగం నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పాటు రాజేష్ సీఎఫ్ఎంఎస్ ఐడీని కూడా తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

టోకన్లు పట్టెయ్... సమావేశానికి వచ్చెయ్..



ఎమ్మిగనూరు, మే 8: ఎమ్మిగనూరులో ఎన్నడూలేని విధంగా ఈ సారి జరుగుతున్న ఎన్నికల్లో టోకన్ల సంస్కృతి జోరుగా సాగుతోంది. ప్రధానంగా అధికార పార్టీ ఏదైనా ఓ సామాజికవర్గంతో ఆత్మీయ సమావేశం పెట్టిందంటే టోకన్లు పంపిణీ చేయడం పరిపాటిగా మారింది. ఒక్కో టోకన్ విలువ రూ.200 నుంచి రూ.300 వరకు ఉన్నట్లు తెలిసింది. దీంతో ఎక్కడ సమావేశం జరిగినా ఆ ప్రాంతానికి చెందిన అధికార పార్టీ నాయకులు ముందుగానే మహిళలకు టోకన్లు పంపిణీ చేయడం, వారిని సమావేశాలకు వచ్చేయండని చెప్పడం జరుగుతుంది. బుధవారం సైతం పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో అధికార పార్టీ నిర్వహించిన చేనేతల ఆత్మీయ సమావేశాలకు పెద్ద ఎత్తున టోకన్లు పంపిణీ చేయడంతో మహిళలు భారీగా తరలి రావడం కనిపించింది. సమావేశం ముగియగానే ఆ టోకన్లు ఇచ్చిన వెంటనే సొమ్ము చెల్లిస్తున్నట్లు తెలిసింది.

● గ్రామస్థాయి వైసీపీ నాయకులకు పరాభవం

ఎన్నికల ప్రచారంలో భాగంగా గుడికల్లులో వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుక, వైసీపీ నాయకులు వై.రుద్రగౌడు సోదరులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అయితే ఈ ప్రచారంలో గ్రామస్థాయి నాయకులైన ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి వర్గీయులైన వైస్ ఎంపీపీతోపాటు మరో నాయకుడికి ప్రాధాన్యత లభించలేదు. ప్రచార రథంపై బుట్టా రేణుకతోపాటు మిగతా నాయకులకు అవకాశం లభించిందే తప్ప ఎమ్మెల్యే వర్గీయులకు ప్రచార రథం ఎక్కేందుకు అవకాశం ఇవ్వకపోవడంతో వారు తీవ్ర మనస్తాపానికి గురై నాయకులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో గ్రామంలో వైసీపీ నాయకుల మధ్య విభేదాలు మరోసారి బయటపడ్డాయి.

ప్రచారంలో బంధుమిత్రులు

శిరివెళ్ల, మే 8: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అభ్యర్థుల గెలుపు కోసం వారి కుటుంబ సభ్యులు సైతం ప్రచారాలు నిర్వహిస్తున్నారు. భర్త కోసం భార్య, భార్య కోసం భర్త ప్రచారం చేయడం సాధారణమైంది. కానీ ఈ ఎన్నికల్లో కుటుంబంలోని బంధుమిత్రులంతా కలిసి విస్తృతంగా ప్రచారాలు చేపడుతున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థుల తరపున వారి భార్యలు, సోదర సోదరీమణులు, కోడళ్లు, అత్తలు, పెద్దమ్మలతోపాటు సమీప చుట్టరికం ఉన్న వాళ్లు ప్రచారాల్లో పాల్గొంటున్నారు. బంధువులంతా బృందాలుగా ఏర్పడి గ్రామాల్లోని స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో తమ వాళ్లను గెలిపించుకునేందుకు ఎక్కడెక్కడో ఉన్న బంధుమిత్రులంతా ఏకమవుతున్నారు.



మునుగుతున్నాం...కొనేద్దాం..!

- ఓటమి భయంలో అధికార పార్టీ అభ్యర్థులు
- ఊరూరా ఓట్ల కొనుగోలుకు బేరసారాలు



నందికొట్కూరు, మే 8: 2019 ఎన్నికలకు ముందు నోటికొచ్చినట్టు హామీలిచ్చారు. అమలు చేయమని అడిగితే పోలీసులను ఉసిగొల్పి అన్ని వర్గాలపై ఉక్కుపాదం మోపారు. అయిదేళ్లుగా ఎక్కడా అభివృద్ధి లేదు. మరోసారి జనం నమ్మే పరిస్థితి ఎలాగూ లేదు. మరోపక్క విద్యుత్ చార్జీలతోపాటు, అన్ని రకాల నిత్యావసర సరకుల ధరలు పెరిగాయి. తమ పాలనపై జనాగ్రహం కట్టలు తెంచుకుంటోందని ఆ పార్టీ నేతలు, అభ్యర్థులకే తెలిసొచ్చింది. దీంతో అడ్డదారులు తొక్కైనా గెలవాలనే ఉద్దేశంతో బరి తెగిస్తున్నారు. ఓటుకు నోటు చూపుతూ గంపగుత్తగా బేరానికి తెరలేపారు.

● పోస్టల్ బ్యాలెట్‌తోనే పోటు తెలిపోయింది:

నందికొట్కూరు నియోజకవర్గంలో ఇప్పటికే పలువురు ప్రజా ప్రతినిధులు, కీలక నాయకులు వైసీపీను వీడి ప్రధాన ప్రతిపక్షం టీడీపీలో చేరుతున్నారు. టీడీపీలోకి వైసీపీ వలసల పరంపర కొనసాగుతూనే ఉంది. జగన్ అయిదేళ్ల పాలనపై విమర్శలు గుప్పిస్తున్నారు. తన వికృత విధానాలతో రాష్ట్రాన్ని దివాళా అంచున నిలిపారంటూ దుమ్మెత్తి పోస్తున్నారు. ప్రస్తుతం సాగుతున్న తపాలా బ్యాలెట్ పోలింగ్‌లోనే ఉద్యోగుల వైఖరి ఆ పార్టీకి పూర్తిగా తెలిసొచ్చింది. దీంతో ఓటర్లకు గాలం వేసేందుకు ముందుగానే నగదు పంపిణీకి శ్రీకారం చుట్టింది. జనం మద్దతు లేకున్నా ధన బలంతోనైనా ఎన్నికలు ఎదుర్కొనే కుతంత్రానికి జిల్లాలో కొందరు తెర లేపారు.

ఈసీకి టీడీపీ ఫిర్యాదు



అధికారులపై అబ్జర్వర్‌కు ఫిర్యాదు చేస్తున్న తిక్కారెడ్డి

కర్నూలు(అర్బన్), మే 8: వైసీపీ ప్రభుత్వానికి మద్దతు పలుకుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిక్కారెడ్డి కోరారు. బుధవారం కర్నూలు నగరంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఎన్నికల అబ్జర్వర్ ఉమేష్‌కుమార్‌ను ఎంపీ సంజీవకుమార్‌తో కలిసి ఫిర్యాదు చేశారు. ఆలూరు, కోడుమూరు, కర్నూలు నియోజకవర్గాల్లో కొందరు అధికారులు వైసీపీకి అనుకూలంగా పని చేస్తున్నారని వివరించారు. తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్నా.. పోలీసు అధికారులు ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారని తెలిపారు. దాడులు చేసే సమయంలో కనీసం నివారించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి వారు ఎన్నికల విధుల్లో పాల్గొనకుండా చూడాలని కోరారు. జిల్లాలో ఈనెల 13న జరిగే పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావణంలో జరిపేందుకు సహకరించాలని కోరారు.

శ్రీశైలంలో టీడీపీదే విజయం: బుడ్డా



మాజీ ఎమ్మెల్యే బుడ్డాకు నాగలిని బహూకరిస్తున్న మహిళ

ఆత్మకూరు, మే 8 ఎవరెన్ని కుట్రలు చేసినా శ్రీశైల నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురవేయడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. మండలంలోని పెద్దఅనంతాపురం, సిద్దేపల్లి, డైరీకొట్టాల, ముష్టేపల్లి, బాపనంతాపురం, కురుకుంద, కొట్టాలచెరువు, వడ్లరామాపురం గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. బుడ్డా మాట్లాడుతూ రాష్ట్రంలోని అరాచక పాలన కొనసాగించిన వైసీపీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, అందుకే అన్ని గ్రామాల్లో టీడీపీ ఎన్నికల ప్రచారాలకు ప్రజల నుంచి ఆదరణ వస్తోందని అన్నారు. అనేక విధాలుగా ప్రజలను దోపిడీ చేసిన సీఎం జగన్‌ను ఇంటింటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గత ఎన్నికల్లో అనేక తప్పుడు హామీలతో ఎమ్మెల్యేగా గెలిచిన శిల్పా చక్రపాణిరెడ్డి ప్రజలకు ఇచ్చిన ఏఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. పైగా టీడీపీ హయంలో చేపట్టిన అభివృద్ధి పనులను తానే చేసినట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. కేవలం డబ్బుందన్న అహంకారం తప్ప ప్రజల కోసం పాటుపడాలన్న ఆలోచన ఆయనకు లేదని అన్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే శిల్పా ఇచ్చే డబ్బులకు ఇక్కడి ప్రజలు మోసపోవద్దని, తమ విలువైన ఓటుతో ఆయనకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాగా ఎక్కడి నుంచి వలసొచ్చిన శిల్పాకు ఇక్కడి ప్రజల కష్టాలేవి తెలియని, తనది పక్కనే ఉన్న వేల్పనూరు గ్రామమని, ప్రజలకు ఏకష్టమొచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

'మా నాన్నను ఆశీర్వదించండి'

శ్రీశైలం నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన తన తండ్రి, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డికి ప్రజలు ఆశీర్వదించాలని కోరుతూ.. ఆయన కుమార్తె డాక్టర్ బుడ్డా మేఘన బుధవారం ఆత్మకూరు పట్టణంలోని 6వ వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రత్యేకించి బాబు సూపర్-6 పథకాల ద్వారా యువతకు ప్రతినెల రూ.3వేల నిరుద్యోగ భృతి, తల్లికి వందనం పథకం ద్వారా స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు, ఆడబిడ్డ నిధి కింద 18ఏళ్ల దాటిన మహిళలందరికీ నెలకు రూ.1500, దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, అన్నదాత పథకం కింద రైతులకు ఏడాదికి రూ.20వేల సాయంతో పాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ అవకాశాన్ని కల్పించినట్లు వివరించారు. ఎన్డీఏ కూటమితోనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందన్న విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలని సూచించారు. ఇకపోతే తన తండ్రి బుడ్డా రాజశేఖరరెడ్డి ఇక్కడి ప్రజల సంక్షేమం కోసం పరితపించే వ్యక్తి అని, అలాంటి నాయకున్ని ఎన్నుకుంటే మన ప్రాంతం, మన ప్రజలు అభివృద్ధి చెందుతారని ఆకాంక్షించారు.

'ప్రజల కోసం పాటుపడేది బుడ్డా కుటుంబమే'

శ్రీశైల నియోజకవర్గంలో ప్రజల కోసం పాటుపడేది బుడ్డా కుటుంబమేనని మాజీ ఎమ్మెల్యే బుడ్డా సీతారామిరెడ్డి కుమార్తె బుడ్డా వైష్ణవి రెడ్డి అన్నారు. ఆత్మకూరులోని ఏకలవ్యానగర్‌లో తన బాబాయి బుడ్డా గెలుపు కోసం ఆమె ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. 40ఏళ్లకు పైగా బుడ్డా కుటుంబం రాజకీయాల్లో కొనసాగుతూ ఇక్కడి ప్రజలకు సేవలందించారని గుర్తుచేశారు. ప్రత్యేకించి తన బాబాయి బుడ్డా రాజశేఖరరెడ్డి విజన్ ఉన్న నాయకుడు అని, అలాంటి నాయకున్ని ఎన్నుకున్నట్లయితే ఇక్కడి ప్రజల కష్టాలు తీరుతాయని అన్నారు. కాగా రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురవ్వకుండా సైకిల్ గుర్తుకు ఓటేసి బుడ్డా రాజన్నను ఆదరించాలని విన్నవించారు.

అబ్బీపురంలో శైలజ ప్రచారం

మహానంది: మండలంలోని అబ్బీపురం గ్రామంలో బుడ్డా శైలజ ఇంటింటా ప్రచారం చేశారు. ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. విజన్ గల నాయకుడు చంద్రబాబు సీఎం అయితే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. సైకో పాలనకు ప్రజలు ఓటు అనే ఆయుధంతో చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.



అబ్బీపురంలో బుడ్డా శైలజమ్మ సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు



ఆత్మకూరులో ప్రచారం చేస్తున్న బుడ్డా కుమార్తె మేఘన



ఆత్మకూరులో ప్రచారం చేస్తున్న బుడ్డా వైష్ణవి

గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు వెంకట్రాముడు, సుబ్బయ్య, షాలు, ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైసీపీ వీడి బుడ్డా శైలజ సమక్షంలో టీడీపీలో చేరాయి. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త బన్నూరి రామలింగారెడ్డి, ఎంపీపీ యశస్వినిరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు మధు, నాయకులు పెద్ది వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, దస్తగిరి పాల్గొన్నారు.

గ్రామాల్లో టీడీపీ ప్రచారం

గోస్పాడు, మే 8: మండలంలోని పసురుపాడులో బుధవారం ఎస్ఎండీ ఫయాజ్ ఇంటింటి ప్రచారం చేశారు. మాజీ సర్పంచ్ పుండరాకాక్షరెడ్డి ఆధ్వర్యంలో సూపర్‌సిక్స్ పథకాలను ఓటర్లకు వివరించారు. సీనియర్ టీడీపీ నాయకులు, ఆళ్లగడ్డ తులసిరెడ్డి, సుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఈద రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పాణ్యం: పాణ్యంలో టీడీపీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. బస్టాండు పరిధిలో టీడీపీ జిల్లా కార్యదర్శి రమణమూర్తి ఆధ్వర్యంలో ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన కల్పించారు. సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఖాదర్‌బాషా, టీఎస్ఎస్ఎఫ్ నాయకులు మహబూబ్‌బాష, రవి, కృష్ణ, ట్రాక్టర్ శీను, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

వెలుగోడు: వెలుగోడు మండలంలో టీడీపీ నాయకులు ప్రచారం చేశారు. టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వెలుగోడు పట్టణంలోని సీపీ నగర్, ద్వారాకా నగర్‌లో టీడీపీ నాయకులు మాజి సర్పంచ్ అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షుడు ఖలీల్, నాయకులు జాకీర్‌హుసేన్, కృష్ణుడు,శంకర్‌రెడ్డి, రసూల్, కలీముల్లా, సర్ఫరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'వలసల నివారణకు చర్యలు'

పగిడ్యాల, మే 8: గ్రామాల్లో ప్రజలు వలసలు వెళ్లకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నామని, ప్రతి గ్రామంలో కూలీలకు పనులు కల్పించినట్లు ఉపాధి హామీ ఏపీవో మద్దిలేటి తెలిపారు. తాగునీరు, ఉపాధిహామి, పశుసంవర్థకశాఖలతో ఎంపీడీవో కవిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం మండల సమావేశం నిర్వహించారు. ఏపీవో మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉండటంతో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్ మాట్లాడుతుండగా ముచ్చుమర్రి, నెహ్రూనగర్, పగిడ్యాల గ్రామాల్లో ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎంపీపీ మల్లీశ్వరి, సర్పంచ్ రాజేశ్వరి, ఎంపీటీసీ గోపాల్ నిలదీశారు. సమావేశంలో జడ్పీటీసీ పుల్యాల దివ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హోమం

నంద్యాల (కల్చరల్), మే 8: నంద్యాల సంజీవనగర్ కోదండరామాలయంలో ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య, నంద్యాల భగవత్ సేవా సమాజ్ కమిటీల ఆధ్వర్యంలో బుధవారం మహారాజ యోగరుద్ర పాశుపత చండీ సహిత సుదర్శన హోమం నిర్వహించారు. వేదపండితులు సుదీంద్రాచార్యులు, పవన్‌శర్మ వేద మంత్రాలతో హోమం చేశారు. ఈ సుదర్శన హోమంలో టీడీపీ నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, ఆమె భర్త శివచరణ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బైరెడ్డి శబరి దంపతులకు వేదపండితులు అర్చన, అభిషేకం, కంకణధారణ, హోమం పూజలు చేయించి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు ఒంటిమిట్ట రాముల వారి తలంబ్రాలు పంపిణీ చేశారు. బ్రాహ్మణ సేవా సమాఖ్య సభ్యులు, భగవత్ సేవా సమాజ్ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

'సమస్యలను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తా'



ఇబ్రహీంను ఆహ్వానిస్తున్న నంద్యాల బీజేపీ నాయకులు

నంద్యాల (కల్చరల్), మే 8: నంద్యాల పార్లమెంట్‌లోని సమస్యలను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానని బీజేపీ జాతీయ మైనార్టీ మోర్చ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇబ్రహీం అన్నారు. నంద్యాలలోని బీజేపీ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. అనంతరం బీజేపీ నంద్యాల జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్ అభిరుచి మధుతో ఫోన్‌లో మాట్లాడారు. నంద్యాలలో బీజేపీ పార్లమెంట్ ఎన్నికల కార్యాలయానికి వెళ్లి సమస్యల గురించి చర్చించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీకి ఓటుతో బుద్ధి చెప్పండి

● కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి లక్ష్మీనరసింహయాదవ్



మాట్లాడుతున్న లక్ష్మీనరసింహ యాదవ్

డోన్(రూరల్), మే 8: సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని నంద్యాల జిల్లా పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీనరసింహయాదవ్, డోన్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గార్లపాటి మద్దిలేటి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ప్రధాన రోడ్లులో ఇండియా కూటమి ఆధ్వర్యంలో ప్రచార ర్యాలీ నిర్వ హించారు. అనంతరం పాతబస్టాండులో జరిగిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక హోదా రాష్ట్రానికి సాధిస్తామని ప్రగల్బాలు పలికిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి 22 మంది ఎంపీలు ఉన్నా పార్లమెంటు వేదికగా ఐదేళ్లలో ఒక్కసారిగా ప్రత్యేక హోదాపై మాట్లాడింది లేదని ధ్వజమెత్తారు. జాబ్ క్యాలెండర్ అని నిరుద్యోగులను మోసం చేసిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి మోసం చేసేందుకు వైసీపీ ప్రభుత్వం ప్రయత్నించడం నిరుద్యోగులు గమనిస్తున్నారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బోయ రమణ, మల్లెంపల్లె జనా ర్ధన్ యాదవ్, వడ్డె రాజశేఖర్, మహేంద్ర, రామాంజనేయులు, పులిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే ఉపాధి అవకాశాలు: మాండ్ర



నాగలూటి గ్రామంలో మాట్లాడుతున్న మాండ్ర శివానందరెడ్డి

మిడుతూరు, మే 8: చంద్రబాబు వస్తేనే రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రతి ఒక్కరికి ఉపాధి లభిస్తుందని టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని పైపాలెం, నాగలూటి, పీరుసాహేబ్ పేట గ్రామాల్లో బుధవారం మాండ్ర శివానంద రెడ్డి సమక్షంలో, మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. మాండ్ర మాట్లాడుతూ చంద్రబాబు వస్తేనే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయని, వీటి వల్ల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, ఉచిత ఇసుక వల్ల భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి, సాగు నీటి వల్ల రైతులకు, రైతు కూలీలకు మేలు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, రవీంద్రబాబు, సోమ సుందర్‌రెడ్డి, రామేశ్వరరెడ్డి, జయరాముడు, వెంకటేశ్వరరెడ్డి , రఘురామయ్య, జాకీర్ హుశేన్, రాజారెడ్డి, తదితర నాయకులు ఉన్నారు.

'ఆస్తులకు రక్షణ కావాలంటే చంద్రబాబు రావాలి'

కొత్తపల్లి: ప్రజల ఆస్తులకు రక్షణ కావాలంటే చంద్రబాబు సీఎం అయితేనే సాధ్యమని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానంద రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మాండ్ర బుధవారం రాత్రి మండలంలోని గువ్వలకుంట్ల వీరాపురం, కొత్తపల్లి బావాపురం గ్రామాల్లో మండల కన్వీనర్ నారపు రెడ్డి, కల్చర్ ఇన్‌చార్జి లింగస్వామి గౌడ్ ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. మాండ్ర మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల ఆస్థులకు జగన్ ప్రభుత్వంలో రక్షణ కరువైందని అన్నారు. రైతులు ఎవరూ అధైర్య పడవద్దని టీడీపీ అధికారంలోకి రాగానే తమ నేత చంద్రబాబు ఈ యాక్ట్‌ను రద్దు చేసి రైతులకు, ప్రజలకు కొత్తగా పాస్ పుస్తకాలు ఇస్తారన్నారు. అనంతరం మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండే టీడీపీ అభ్యర్థి గిత్తా జయ సూర్యను, ఎంపీ అభ్యర్థి శబరిని గెలిపించాలని కోరారు. వై. రామయ్య, జానకిరాముడు, సహదేవుడు, కన్నయ్య, నారాయణ, వెంకటరెడ్డి, శ్రీనాథరెడ్డి, శివా రెడ్డి, అలీబాషా, వెంకటరెడ్డి, బుచ్చిరెడ్డి, శేఖర్, మారెన్న తదితరులు పాల్గొన్నారు.

'ఈసారి మార్పు ఖాయం'

నందికొట్కూరు: టీడీపీ విడుదల చేసిన మేనిఫెస్టోపై రోజురోజుకు మార్పు కనిపిస్తోందని నందికొట్కూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం పట్టణంలోని 3, 4, 5, 8, 24, 25, 28వ వార్డు ఇన్‌చార్జిలు సత్తార్, శ్రీను, మర్తుజావళి, షాలు, గని, ప్రభుకుమార్, బాషా ఆధ్వర్యంలో జయసూర్య రోడ్ షో నిర్వహించారు. జయసూర్య మాట్లాడుతూ జగన్ అధికారంలోకి రావడంతోనే ఇసుక కొరత సృష్టించి.. భవన నిర్మాణ కార్మికుల పొట్టగొట్టారని అన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో జగన్ 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచారన్నారు. ఒక బీసీ నాయకుడు అయిన కేఈ కృష్ణమూర్తి ఫౌండేషన్ వేశారనే ఉద్దేశంతోనే రూ.120 కోట్లతో పట్టణ తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తలపెట్టిన ప్రాజెక్టును రివర్స్ టెండరింగ్ పేరుతో వైసీపీ పాలనలో రద్దు చేశారన్నారు. ఈ సారి 20 ఏళ్ల చరిత్రను తిరగరాయడం ఖాయమని ఆయన అన్నారు. జగనాసుర పాలన నుంచి బయట పడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బానీ, కౌన్సిలర్ జాకీర్, తదితరులు పాల్గొన్నారు.



నందికొట్కూరులో హాజరైన జనం



గువ్వలకుంట్లలో రోడ్ షో నిర్వహిస్తున్న మాండ్ర



తరిగోపులలో ప్రచారం చేస్తున్న గిత్తా జయసూర్య

'టీడీపీని గెలిపించాలి'

జూపాడుబంగ్లా: వైసీపీ ప్రభుత్వం చేసిన మోసాలకు తిప్పకొడుతూ ఈనెల 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో టీడీపీని గెలిపించి శంఖారావం పూరించాలని నందికొట్కూరు టీడీపీ అభ్యర్థి గిత్తా జయసూర్య పిలుపునిచ్చారు. మండలంలోని తరిగోపుల, రామసముద్రం గ్రామాల్లో టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత రూపొందించిన సూపర్-6 పథకాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని అన్నారు. మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి నెరవేర్చలేని వైసీపీని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. సైకిల్ గుర్తుకు ఓట వేసి గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లుయాదవ్, నారాయణరెడ్డి, దొరబాబురెడ్డి, నాగార్జునరెడ్డి, రాఘవేంద్ర, కాంతు, ఎల్లమ్మనాయుడు, బాబు, ఏసురత్నం, రవికాంత్, శ్రీనివాసులు, రమణారెడ్డి, పరమేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రచారంలో ఘర్షణ

నందికొట్కూరు, మే 8: వైసీపీ నాయకుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ప్రచారంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. బుధవారం నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామంలో బైరెడ్డి సిద్దార్థరెడ్డి గడపగడపకు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన ఇద్దరు వ్యక్తులు ఫొటోలు తీసేందుకు ముందుకురాగా... అక్కడే ఉన్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మనుషులు అడ్డుకున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో అప్రమత్తమైన కార్యకర్తలు జోక్యం చేసుకోవడంతో సమస్య సర్దుమణిగింది. అలాగే మంగళవారం మండ్లెం గ్రామంలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని తాగునీటి సమస్యపై నిలదీయంతో అతడిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు సమాచారం.

నల్లమలలో కణతి హతం?

మహానంది, మే 8: మహానంది మండలం నల్లమల అటవీ ప్రాంతంలోని గబ్బు చెలిమ పరిసరాల్లో గత మూడు రోజుల క్రితం వన్య ప్రాణి కణతిని వేటగాళ్లు హతమార్చినట్లు సమాచారం. అటవీశాఖ అధికారులకుస సమాచారం అందడంతో ఐదుగురు వేటగాళ్లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. కణతిని చంపిన వారిలో మొత్తం 8 మంది పాల్గొన్నారన్న అనుమానంతో అధికారులు మెదటగా ఐదుగురు వేటగాళ్లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న మిగతా వారిని కూడా అదుపులోకి తీసుకొని వివరాలు వెల్లడించే అవకాశం ఉంది. దీనిపై అటవీశాఖ అధికారులను వివరణ కోరగా మరో రెండు రోజుల్లో అనుమానితులను పూర్తిగా విచారించి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.

కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు

పాణ్యం, మే 8: మండలంలోని ఆర్జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలల్లో కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఈవీఎం భద్రపరిచే గదులు, పోలీసు రక్షణ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు, కౌంటింగ్ కేంద్రాల గదులు, సీసీ కెమెరాల ఏర్పాట్లు చేస్తున్నారు. నిత్యం ఎన్నికల అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి: కలెక్టర్



స్వీప్ టోపీలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నంద్యాల (కల్చరల్), మే 8: బాధ్యత గల పౌరులుగా 18 సంవత్సరాలు నిండిని ప్రతి ఒక్కరూ పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు సూచించారు. బుధవారం ఆయన చాంబర్‌లో స్వీప్ యాక్టివిటీ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై టోపీలను ఆవిష్కరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న ఎన్నికల్లో తమకు నచ్చిన వారికి ఓటువేసి జిల్లాలో ఓటింగ్ శాతం పెంచాలని కలెక్టర్ కోరారు. 18 ఏళ్లు దాటిన ప్రతి పౌరుడికి మన రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందని .. ఈ మేరకు జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు వివిధ రూపాల్లో స్వీప్ యాక్టివిటీస్ ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ముగిసిన బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ

నందికొట్కూరు, మే 8: నందికొట్కూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ సాగుతోంది. 9 పోలింగ్ కేంద్రాల పరిధిలో 3069 మంది ఓటర్లు ఉండగా మొదటి రోజు 816 ఓట్లు పోలుకాగా, రెండవ రోజు 1128 ఓట్లు, మూడవ రోజు 585 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత మూడు రోజులుగా 2,529 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

అలరించిన నిత్య కళారాధన

శ్రీశైలం, మే 8: శ్రీశైల దేవస్థానం ధర్మపథంలో భాగంగా నిర్వహిస్తున్న నిత్యకళారాధన కార్యక్రమంలో బుధవారం హైదరాబాద్‌కు చెందిన దత్తకూచిపూడి నాట్యమండలి బృందంతో సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్య కళారాధన వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో శ్రీశైలం శివమయం, కరుణించరా, శివ శివ శంకరా, శంభో శంభో, లింగాష్టకం తదితర గీతాలకు కళాకారులు నృత్య ప్రదర్శనతో అలరించారు.

సాక్షి గణపతికి విశేష అభిషేకం

శ్రీశైలం మహాక్షేత్రంలో లోకకల్యాణం కోసం బుధవారం ఉదయం సాక్షి గణపతి స్వామికి విశేష అభిషేకం, పూజలు నిర్వహించారు. అభిషేకాన్ని పంచామృతాలతోనూ, పలుపలోదకాలతోనూ, హరిద్రోదకం, కలశోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధ జలాలతో అభిషేకాన్ని జరిపి మహా మంగళ హారతులను సమర్పించారు.

జ్వాలా వీరభద్రస్వామికి పూజలు

శ్రీశైలం క్షేత్రంలో లోక కల్యాణం కోసం మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో ఉత్తరభాగంలో ఉన్నటువంటి జ్వాలావీరభద్ర స్వామికి ప్రదోష కాలంలో విశేష అభిషేకం, పూజలు నిర్వహించింది. స్వామికి పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో అభిషేకం నిర్వహించారు.



నృత్యం చేస్తున్న కళాకారులు

టీడీపీ కార్యకర్త మృతి

పాణ్యం, మే 8: పాణ్యంలోని చాకలిపేటకు చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త, పంచాయతీ వార్డు మాజీ సభ్యుడు చాకలి వెంకటేశ్వర్లు (65) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. టీడీపీ జిల్లా కార్యదర్శి రమణమూర్తి ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లు మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. టీడీపీ జిల్లా నాయకుడు గౌరువెంకటరెడ్డి ఆదేశాల మేరకు వెంకటేశ్వర్లు కుటుంబానికి రూ, 5వేలు అందజేశారు. ఎంపీటీసీ రంగరమేష్, టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్‌నాయడు, ఖాదర్‌బాషా, టీఎస్ఎస్ఎఫ్ నాయకులు మహబూబ్‌బాషా, కృష్ణ, తిరిపాలు, రవి తదితరులు ఉన్నారు.

నలుగురిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

గడివేముల, మే 8: మండలంలోని వైకే తండ గ్రామానికి చెందిన వెంకటేష్‌నాయక్ ఫిర్యాదు మేరకు గడివేములకు చెందిన నలుగురిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బీటీ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు వైకే తండా గ్రామానికి చెందిన వెంకటేష్ నాయక్, అతడి చిన్నాన్న కొడుకైన కిరణ్‌నాయక్ ఇద్దరు గడివేములలోని సినిమా థియేటర్ సమీపంలో ఉన్న మినరల్ వాటర్ ట్యాంకు వద్ద నీరు పట్టుకొని ద్విచక్రవాహనం మీద వెళ్తూ అడ్డుగా ఉన్న ద్విచక్రవాహనాన్ని పక్కకు తీయాలని చెప్పారు. దీంతో గడివేములకు చెందిన మన్సూర్‌బాషా, మాబాషా, ఉన్నిసాబీ, శ్రీరాములు వారిద్దరిపై దాడి చేసి గాయపరిచారు. కులం పేరుతో దూషించారని బాధితులు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు కొలనుభారతిలో దుకాణాలకు వేలం

కొత్తపల్లి, మే 8: మండలంలోని కొలనుభారతి పుణ్యక్షేత్రంలో ఏడాది పాటుకు దుకాణాలు నిర్వహించుకునేందుకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో మోహన్, ఆలయ చైర్మన్ వెంకటనారాయణ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ గురువారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ఉదయం 11 గంటలకు ఈ వేలం పాటలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రధానంగా క్షేత్ర ప్రాంగణంలోనే టెంకాయలు అమ్ముకునేందుకు, నెంబర్-2 మిశ్రమ బియ్యం, కొబ్బరి గిన్నెలు పోగు చేసుకునే హక్కును, నెంబర్-3 అక్షరాభ్యాసం పూజా సామగ్రి సప్లయ్ హక్కు కోసం వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు. వేలం పాటలో పాట దక్కించుకున్న వారు 2024 మే 19 నుంచి 2025 మే 18 వరకు ఈ దుకాణాలను నిర్వహించుకు నేందుకు హక్కు ఉంటుందని చెప్పారు. వేలంపాటలో పాల్గొనువారు రూ.5వేలు డిపాజిట్ చెల్లించాలని ఈవో తెలిపారు. వేలం పాట ముగిసిన వెంటనే దుకాణాలు దక్కించుకున్న పాటాదారులు పూర్తి దరావత్తు చెల్లించాలని తెలిపారు.

నేడు భూముల కౌలుకు వేలం

కొత్తపల్లి మండలంలోని శివపురం గ్రామంలో వెలసిన శ్రీకాంతస్వామి ఆయలానికి చెందిన భూములను రైతులకు కౌలుకు ఇచ్చేందుకు గురువారం వేలం పాట నిర్వహిస్తున్నట్లు కొలనుభారతి ఈవో మోహన్ తెలిపారు. బుధవారం ఈవో మాట్లాడుతూ శివపురం గ్రామంలోని శ్రీకాంతస్వామి ఆలయం ఆవరణలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు మూడు సంవత్సరాలకు గానూ భూములను కౌలుకు ఇచ్చేందుకు దేవదాయశాఖ ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీకాంతస్వామికి చెందిన 24.11 ఎకరాల మాన్యం భూమిని వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంపాటల్లో పాల్గొనే రైతులు రూ.2వేలు డిపాజిట్ చెల్లించాలని చెప్పారు. షరతులకు దేవదాయ శాఖ అంగీకరించి సమ్మతించిన వారు మాత్రమే వేలంలో పాల్గొనాలని తెలిపారు.

ఆంధ్రజ్యోతి చిన్న ప్రకటన - పెద్ద స్పందన CLASSIFIEDS

PLOT FOR SALE
కర్నూలు జిల్లా, పసుపుల / B. తాండ్రపాడు గ్రామ పరిధిలో గల సర్వే నెం: 20/1ఏ1, ప్లాట్ నెం :692 సైజ్ 40x60 గల ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర. నల్లమల రాజేష్: **90306 84949.**
AJL-180495

ADMISSIONS
R.R. క్రిష్టియన్ కాలేజి ఆఫ్ నర్సింగ్, కర్నూలు నందు B.Sc (N), P.B. B.Sc (N)/ GNM (స్టాఫ్ నర్స్) & MSRR కాలేజి ఆఫ్ ఫిజియోథెరపి, కర్నూలు నందు (ఫిజియోథెరపి డాక్టర్) కోర్స్ కొరకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లు కొరకు సంప్ర : **94402 89937.**
AJL-186257

CHANGE OF NAME
I, **BOBBITI SUNITHA** (Old Name) R/o. H.No:P.No:9, Venkararamana Colony, Kurnool Dist, AP., have changed my name as **VEMIREDDY SUNITHA REDDY** (New Name) W/o.Vemireddy venkata reddy
AJL-186260

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ **7382114647**
AJA- 176996

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

డోన్

డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె

వైసీపీకి ఓటుతో బుద్ధి చెప్పండి

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి లక్ష్మీనరసింహయాదవ్



మాట్లాడుతున్న లక్ష్మీనరసింహ యాదవ్

డోన్(రూరల్), మే 8: సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని నంద్యాల జిల్లా పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీనరసింహయాదవ్, డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి గార్లపాటి మద్దిలేటి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ప్రధాన రోడ్డులో ఇండియా కూటమి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాతబస్టాండులో జరిగిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక హోదా రాష్ట్రానికి సాధిస్తామని ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి 22 మంది ఎంపీలు ఉన్నా పార్లమెంటు వేదికగా ఐదేళ్లలో ఒక్కసారిగా ప్రత్యేక హోదాపై మాట్లాడింది లేదని ధ్వజమెత్తారు. జాబ్ క్యాలెండర్ అని నిరుద్యోగులను మోసం చేసిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి మోసం చేసేందుకు వైసీపీ ప్రభుత్వం ప్రయత్నించడం నిరుద్యోగులు గమనిస్తున్నారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బోయ రమణ, మల్లెంపల్లె జనార్దన్ యాదవ్, వడ్డె రాజశేఖర్, మహేంద్ర, రామాంజనేయులు, పులిశేఖర్ పాల్గొన్నారు.

టీడీపీ, వైసీపీ వర్గీయుల వాగ్వాదం

నంద్యాల, మే 8(ఆంధ్రజ్యోతి): దొర్నిపాడు మండలం డబ్ల్యూ.కొత్తపల్లె గ్రామంలో ప్రచారం చేసుకునే విషయంలో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య బుధవారం వాగ్వాదం జరిగింది. నంద్యాల జిల్లా విజయ డెయిరీ మాజీ చైర్మన్ భూమా నారాయణరెడ్డి కుమారులైన దొర్నిపాడు మాజీ ఎంపీపీ భూమా బ్రహ్మానందరెడ్డి(టీడీపీ), దొర్నిపాడు మాజీ జడ్పీటీసీ భూమా వీరభద్రారెడ్డి (వైసీపీ) మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంత నాయక్, పోలీసులు అక్కడకు చేరుకొని సమస్యను సద్దుమణిగించారు.

రైతులను దగా చేసిన ప్రభుత్వం: బీసీ ఇందిరమ్మ

సంజామల, మే 8: రైతులకు సాగునీరు అందించకుండా వైసీపీ ప్రభుత్వం దగా చేసిందని తెలుగు మహిళ నాయకురాలు బీసీ ఇందిరమ్మ విమర్శించారు. బుధవారం సంజామల మండలంలోని ముదిగేడు, ఆల్వకొండ, గ్రామాల్లో బీసీ ఇందిరమ్మ ప్రజాగళం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నిబంధనల పేరుతో సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచిందని విమర్శించారు. ముదిగేడు గ్రామంలో పొలాలకు గ్రావెల్ వేయిస్తామని వైసీపీ నాయకులు చెప్పి మాట తప్పారన్నారు. పైప్‌లైన్ వేసి నీటి సమస్యను తీరుస్తామని చెప్పి నీటి సమస్య తీర్చలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించక ఇబ్బందులకు గురి చేసిందన్నారు. టీడీపీ హయంలో బీసీ జనార్దన్‌రెడ్డి సకాలంలో రైతులకు సాగు, తాగునీరు అందించి ఆదుకున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు ఇంటి స్థలాలు, ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. పైప్‌లైన్ వేసి నీటి కష్టాలు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఆల్వకొండ గ్రామంలో కొండను వైసీపీ నాయకులు అమ్ముకొని దోపిడీ చేశారని విమర్శించారు. ఇంటి పట్టాలు కావాలంటే వైసీపీ పాలనలో కమీషన్లు ఇచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. వాటర్‌ప్లాంట్ నిర్వహణ సరిగాలేక దుర్వాసన వస్తున్నదని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిరెడ్డి విష్ణుశేఖర్‌రెడ్డి, తిమ్మయ్య, పుల్లారెడ్డి, హుసేని, మూసాని చంద్రశేఖరెడ్డి, పెరుగు శ్రీనివాసులు, బండి జనార్దన్‌రెడ్డి, ముడియం రాజగోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రామిరెడ్డి, పసుపుల మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి ఆల్వకొండ మాజీ సర్పంచ్

బనగానపల్లె: సంజామల మండలం ఆల్వకొండ గ్రామ వైసీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ ఆరికట్ల వేణుగోపాల్‌రెడ్డి, వైసీపీ బూత్ కన్వీనర్ అబ్దుల్ రహీం, నరసయ్య, రామయ్యలు బుధవారం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. బనగానపల్లె టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి బీసీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ వైసీపీ అవినీతి పాలనతో గ్రామాలు అభివృద్ధి చెందలేకపోయాయన్నారు. అందుకే వైసీపీని వీడి టీడీపీలో చేరినట్లు తెలిపారు. బీసీ మాట్లాడుతూ టీడీపీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు.

కాటసానికి పట్టున్న గ్రామాల్లో బీసీకి ఘన స్వాగతం

అవుకు: ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి పట్టున్న గ్రామాల్లో ప్రజలు బీసీ జనార్దన్‌రెడ్డికి బుధవారం ఘన స్వాగతం పలికారు. ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా కోనాపురం, మెట్టుపల్లె గ్రామానికి చేరుకున్న బీసీ జనార్దన్‌రెడ్డి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి, వంగల పరమేశ్వరరెడ్డి, చిన్నపురెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మెట్టుపల్లెలో మహిళలు భారీగా తరలివచ్చి హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటరమణనాయక్, దంతెల రమణ, తిక్కన్న, మధుమోహన్‌రెడ్డి, గొంగటి జగదీశ్వరరెడ్డి, మహేంద్ర నాథ రెడ్డి, అమరనాథరెడ్డి, పెద్దరాజు, వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మినారాయణ, దస్తగిరి, మల్లికార్జున, అమీర్ బాషా పాల్గొన్నారు.

అన్నదాత పథకంతో రూ.20వేల సాయం: టీడీపీ ప్రభుత్వం అన్నదాత పథకంతో ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేల ఆర్థిక సాయం అందించనున్నట్లు బనగానపల్లె అసెంబ్లీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి కోడలు బీసీ క్షీరారెడ్డి, కూతుళ్లు బీసీ మనోరమ, మాధవి అన్నారు. బుధవారం ప్రజా గళం కార్యక్రమంలో భాగంగా బీసీ జనార్దన్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, తో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అవినీతి వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించండి: బీసీ రామనాథరెడ్డి

కోవెలకుంట్ల: పీకల లోతులో అవినీతి ఊబిలో కూరుకుపోయిన వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని బనగానపల్లె టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి సోదరుడు బీసీ రామనాథరెడ్డి అన్నారు. కోవెలకుంట్ల పట్టణంలో బుధవారం ఆయన విస్తృత ప్రచారం చేశారు. బనగానపల్లె పట్టణంలో ఆయన ఇంటింటి ప్రచారం చేసి సూపర్ 6 పథకాలను గురించి వివరించి ప్రచారం చేశారు. రామనాథరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసేవారికి ఓట్లు వేయాలని కోరారు. అవినీతి, కబ్జా కోరులను ఓడించాలని ప్రజలను కోరారు. గత 5ఏళ్ల పాలనలో సీఎం జగన్ అవినీతి పాలన సాగించి అన్ని వర్గాల ప్రజలను ముప్పుతిప్పలు పెట్టారన్నారు. నిరుద్యోగులకు అన్యాయం చేశారన్నారు. విద్యుత్, ఆర్టీసీ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదల పొట్టగొట్టారన్నారు. కల్తీ మద్యం అమ్మి ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడానికి సీఎం జగన్ కారకుడయ్యారని ఆరోపించారు. బనగానపల్లె ఎమ్మెల్యేగా బీసీ జనార్దన్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మెట్టుపల్లెలో బీసీ జనార్దన్‌రెడ్డికి హారతులు ఇస్తున్న మహిళలు



టీడీపీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే బీసీ







ఆల్వకొండలో ప్రజాగళం సభలో మాట్లాడుతున్న బీసీ ఇందిరమ్మ, చెన్నంపల్లెలో ప్రచారం చేస్తున్న బీసీ క్షీరారెడ్డి, మనోరమ, మాధవి, కోవెలకుంట్లలో ప్రచారం చేస్తున్న బీసీ సోదరుడు రామనాథరెడ్డి


కీ॥శే॥ శ్రీ పోలూరు వెంకటేశ్వరరెడ్డి గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ...











బీసీల ద్రోహి జగన్: కోట్ల

ప్యాపిలి, మే 8: బీసీల ద్రోహి జగన్ అని డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి విమర్శించారు. బుధవారం పట్టణంలో టీడీపీ నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ టీడీపీ పాలనలో బీసీలకు చంద్రబాబు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. అయితే వైసీపీలో బీసీలకు న్యాయం జరగలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే బీసీ రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వరరావుయాదవ్, టి శ్రీనివాసులు, బీజేపీ నాయకులు వడ్డె మహరాజ్, రాజా నారాయణమూర్తి, గండికోట రామ సుబ్బయ్య, రామ్మోహన్‌యాదవ్, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని దోచుకోవడం అంటే అభివృద్ధా?

డోన్: డోన్ నియోజకవర్గంలో ఉన్న సహజ వనరులను అక్రమ వ్యాపారాలతో దోచుకోవడమే మంత్రి బుగ్గన చేసిన అభివృద్ధా అని డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం రాత్రి మండలంలోని వెంకటనాయునిపల్లిలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడంలో మంత్రి బుగ్గన పాత్రనే ఎక్కువగా ఉందన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణ, మాజీ ఎంపీపీ శేషఫణి గౌడ్, ఒబులాపురం శేషిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్, భాస్కర్ నాయుడు, తిమ్మయ్యయాదవ్, బీజేపీ నాయకుడు వడ్డె మహరాజ్ పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన మర్రి గోవిందరాజ్: మంత్రి బుగ్గన సన్నిహితుడు, వైసీపీ నాయకుడు మర్రి గోవిందరాజ్ బుధవారం కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో డోన్ అసెంబ్లీ ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా మర్రి గోవిందరాజ్ పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత 2014 ఎన్నికల్లో టీడీపీకి మద్దతు తెలిపారు. ఆ తర్వాత 2019 ఎన్నికల ముందు వైసీపీలో చేరారు. ఆ తర్వాత మంత్రి బుగ్గనకు సన్నిహితంగా ఉంటూ వచ్చారు. ఏపీఐఐసీ డైరెక్టర్‌గా మర్రి గోవిందరాజ్ పని చేశారు. అయితే.. వైసీపీలో ఎలాంటి గుర్తింపు లేదని మర్రి గోవిందరాజు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. టీడీపీ కూటమి డోన్ అభ్యర్థి కోట్ల సూర్యప్ర కాష్ రెడ్డి బుధవారం మర్రిగోవిందరాజ్ నివాసానికి వెళ్లారు. కోట్లకు మద్దతు ప్రకటించి మర్రిగోవిందరాజ్‌తో పాటు ఆయన అనుచరులు టీడీపీలో చేరారు. నాయకులు మర్రి రమణ, కటారుకొండ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీలోకి వైసీపీ కౌన్సిలర్: డోన్ మున్సిపాలిటీలో 32వ వార్డు వైసీపీ కౌన్సిలర్ దారా హరినాథరెడ్డి బుధవారం కోట్ల నివాసంలో టీడీపీలో చేరారు. అదేవిధంగా మరో 20 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట్రికే ఫణిరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషణ్ పాల్గొన్నారు.

ప్రజల ఆస్తులు లాక్కునేందుకే జగన్ కుట్రలు:

భూ హక్కు చట్టం ద్వారా ప్రజల ఆస్తులను లాక్కునేందుకే సీఎం జగన్ కుట్రలు చేశారనీ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని ఫొటోగ్రాఫర్స్ కోట్ల సుజాతమ్మ సమక్షంలో డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఇప్పటికే తాకట్టు పెట్టిన సీఎం జగన్ ప్రజల ఆస్తులను లాక్కుని తాకట్టు పెట్టేందుకే భూహక్కు చట్టం అమలు చేశారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు వచ్చిన తర్వాత భూహక్కు చట్టాన్ని రద్దు చేసి రైతులందరికీ కొత్తగా పాసు పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట్రికే ఫణిరాజ్, ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు ముక్తర్, జహంగీర్, మధు పాల్గొన్నారు.

బీసీలకు 50 ఏళ్లకే పింఛన్: చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు 50ఏళ్లకే రూ.4వేలు పించన్ ఇస్తారని డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి కూతురు కోట్ల నివేదిత అన్నారు. బుధవారం పట్టణంలోని రాజా థియేటర్ ప్రాంతంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సౌజన్య, చాటకొండ రజని పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన వారితో కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి



కోట్ల సుజాతమ్మ సమక్షంలో టీడీపీకి మద్దతు తెలిపిన ఫొటోగ్రాఫర్లు

వైసీపీని గద్దె దించాలి: అఖిలప్రియ

ఉయ్యాలవాడ, మే 8: ప్రజల సొమ్మును దోపిడీ చేస్తున్న వైసీపీని గద్దె దించాలని టీడీపీ ఆళ్లగడ్డ అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. సుద్దమల్ల, హరివరం గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నిత్యావసర సరుకుల దగ్గర నుంచి వ్యవసాయ ఎరువుల వరకు ప్రతి వస్తువుపై రేట్లు పెంచి పేద ప్రజలను దోపిడీ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, శేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, బాబుల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వైసీపీకి గుణపాఠం తప్పదు

రుద్రవరం: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. పేరూరు గ్రామంలో బుధవారం రోడ్ షో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డలో అభివృద్ధి ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. ఈ గ్రామానికి రహదారి గుంతలమయంగా ఉందన్నారు. నాగిరెడ్డిపల్లె నుంచి పేరూరు వెళ్లే రహదారి అధ్వానంగా తయారైందన్నారు. కార్యక్రమంలో రామనాథరెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

శిరివెళ్ల: ప్రజల పక్షాన పోరాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకులను ఎన్నుకోవాలని మాజీ మంత్రి, టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ పిలుపునిచ్చారు. మండలంలోని గోవిందపల్లె గ్రామంలో మహిళలతో బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనలో మహిళలు, రైతులు, నిరుద్యోగులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రవిచంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లలో అవినీతి తప్ప అభివృద్ధి ఎక్కడ?

రుద్రవరం: ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఐదేళ్లలో అవినీతి తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిందని టీడీపీ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి ప్రశ్నించారు. మండలంలోని తిమ్మనపల్లె గ్రామంలో బుధవారం రోడ్ షో నిర్వహించారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న అఖిలప్రియ



తిమ్మనపల్లెలో ప్రచారం చేస్తున్న భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి చిన్న ప్రకటన - పెద్ద స్పందన CLASSIFIEDS

PLOT FOR SALE

కర్నూలు జిల్లా, పసుపుల / B. తాండ్రపాడు గ్రామ పరిధిలో గల సర్వే నెం: 20/1ఏ1, ప్లాట్ నెం :692 సైజ్ 40x60 గల ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర. నల్లమల రాజేష్: 90306 84949.
AJL-180495

ADMISSIONS

R.R. క్రిష్టియన్ కాలేజి ఆఫ్ నర్సింగ్, కర్నూలు నందు B.Sc (N), P.B. B.Sc (N)/ GNM (స్టాఫ్ నర్స్) & MSRR కాలేజి ఆఫ్ ఫిజియోథెరపి, కర్నూలు నందు (ఫిజియోథెరపి డాక్టర్) కోర్స్ కొరకు మేనేజ్‌మెంట్ కోటా సీట్స్ కొరకు సంప్ర: 94402 89937.
AJL-186257

CHANGE OF NAME

I, BOBBITI SUNITHA (Old Name) R/o. H.No:P.No:9, Venkararamana Colony, Kurnool Dist, AP., have changed my name as VEMIREDDY SUNITHA REDDY (New Name) W/o.Vemireddy venkata reddy
AJL-186260

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ పేమెంట్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA-176996

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

మా పెద్దాయనకు శ్రద్ధాంజలి

ప్రతి ఒక్కరిని ప్రేమగా
పలకరించి పెద్దలను ఎంతగానో గౌరవించి,
ప్రజా సమస్యలను పరిష్కరించి, మంచితనం మూర్తీభవించి,
మనవత్వము మేళవించి అశేష ప్రజాభిమానం చూరగొని
కుటుంబానికి అండగా నిలిచి, మా అందరి హృదయాలలో సుస్థిర
స్థానం సంపాదించుకున్న **కీ॥ శే॥ శ్రీ పోలూరు వెంకటేశ్వర రెడ్డి గారి**
అకాల మరణం పోలూరు కుటుంబానికి తీవ్రదిగ్భ్రాంతి కలిగించింది.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతున్ని మనసారా ప్రార్థిస్తూ..



జననం:
20-12-1966

మరణం:
27-04-2024

కీ॥శే॥ శ్రీ పోలూరు వెంకటేశ్వరరెడ్డి గారు

తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంటరీ ఉపాధ్యక్షులు
బలపాలపల్లె గ్రామం, బేతంచెర్ల మం., నంద్యాల జిల్లా.

అశేష మిత్రబృందం	**ఎర్రమనేని రామచంద్రుడు** చెర్లకొత్తూరు.
ఉన్నం యల్లనాగయ్య తె.దే.పా.మండల కన్వీనర్, బేతంచెర్ల.	**కిలారి గోపాల్** ఆర్.యస్.రంగాపురం.
ఉన్నం చంద్రశేఖర్ తె.దే.పా.మండల సమన్వయ చైర్మెన్ , బేతంచెర్ల.	**పువ్వాడి ప్రసాద్** హెచ్.కొట్టాల.
ఉన్నం సుధాకర్ (వి.వి.కె.) తె.దే.పా.పట్టణ సమన్వయ చైర్మెన్ , బేతంచెర్ల.	**ఉన్నం వెంకటేశ్వర్లు** (డి.యన్.ఆర్) బేతంచెర్ల.
పానారపు శ్రీనివాసులు A.E., I/C, బేతంచెర్ల రూరల్	**కొనంకి తిరుమలేష్ చౌదరి** మీసేవా, బేతంచెర్ల.
మద్దినేని రామానాయుడు బేతంచెర్ల.	**కల్లూరి సేనా రెడ్డి (చౌదరి)** లలితస్టోన్, బేతంచెర్ల.
కాకర్ల తిరుమలేష్ చౌదరి తె.దే.పా డోన్ గౌరవ సలహాదారు	**యెటుకూరి జయచంద్రబాబు** బేతంచెర్ల.
ఎర్రమనేని షేక్షావలి చౌదరి తె.దే.పా పట్టణ కార్యదర్శి, బేతంచెర్ల.	**పత్తిపాటి ఆనంద్‌కుమార్** బేతంచెర్ల.
కందికాయల అరుణ్ కుమార్ ఐ.టీడీపీ, బేతంచెర్ల.	**జవ్వాజి శేఖర్** బలపాలపల్లె.
ఆపతి ప్రతాప్ రావు బేతంచెర్ల.	**తూర్పునాటి విజేయుడు** బేతంచెర్ల.
చింతల కేశవ రావు రామక్రిష్ణాపురం.	**ఉన్నం రామాంజనేయులు (అంజి)** జె.జె. మొబైల్స్, రంగాపురం.
పోలూరు సోమశేఖర్ చౌదరి కొంతలపాడు.	**యడ్లపల్లె వెంకటసుబ్బయ్య** కొమ్మూరుకొట్టాల.
తూర్పునాటి మనోహర్ బిజినవేముల.	**కొమ్మూరు మనోహర్** కొమ్మూరుకొట్టాల.
ఆపతి రాజశేఖర్ రామక్రిష్ణాపురం.	**తగిరీశ మెహన్ రావు** బేతంచెర్ల.
ఉన్నం మధు చెర్లకొత్తూరు.	**ఉన్నం రాము** హెచ్. కొట్టాల.
పువ్వాడి రామమోహన్ రావు హెచ్.కొట్టాల.	**బొయపాటి చిన్నారావు** బేతంచెర్ల.
మహినబోలు వెంకటరమణ సింగనపల్లె.	**ఉన్నం క్రిష్ణమెహన్** హెచ్.కొట్టాల.
కొమ్మూరు శ్రీనివాసులు కొమ్మూరు కొట్టాల.	**జవ్వాజి రాంబాబు** బలపాలపల్లె.
ఆపతి చంద్రమోహన్ బేతంచెర్ల.	**పువ్వాడి రామక్రిష్ణుడు** హెచ్ కొట్టాల.
దాసరి సుబ్బారావు కొమ్మూరు కొట్టాల.	**వీరేలి రామాంజనేయులు** కొలుములపల్లె.
గన్నె దశరథరామయ్య చౌదరి బేతంచెర్ల.	**కమ్మపాలేటి శివశంకర్** రామక్రిష్ణాపురం.
బళ్ళారి శేషశయన కొలుముల పల్లె.	**ఉన్నం మద్దిలేటి** బాలచంద్ర స్టోన్, బేతంచెర్ల.
ఈరేలి సతీష్ చెర్లకొత్తూరు.	**మాదినేని నారాయణస్వామి** బేతంచెర్ల.
యడ్లపల్లె ఉపేంద్ర బేతంచెర్ల.	**పెనికలపాటి నాగరాజు** బేతంచెర్ల.